VISALAANDHRA, VIJAYAWADA, Phone 370 * * * Regd No. H. 263

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 72] విజయవాడ • 14-6-1965 సోమవారం [4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా విపరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31.00	రు. 34.00
ఆరు మాసాలు	15:50	17:00
మూడు మాసాలు	7.75	8:50
ఒక మాసం	2:65	2:90

వియర్సన్‌కు శాస్త్రి విందు

అట్టావా, జూన్ 12

కెనడా ప్రధాని లెస్టర్ బి. పియర్సన్ ప్రధాని శాస్త్రికి ఈ విందు ఇచ్చారు. కెనడా మంత్రివర్గ సభ్యులు, కామన్స్ సభ్యులు, సెనేటర్లు, రాయబారులు, ప్రముఖ పార్లమెంటు సభ్యులు సుమారు 50 మందికిపైగా ఈ విందుకు హాజరయ్యారు. పాకిస్తాన్ రాయబారి ఈ విందుకు హాజరుకాలేదు.

యువజనోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించే తక్షణకార్యక్రమం

నాలుగవ మహాసభలో సమగ్రమయిన చర్చ అనంతరం ప్రతినిధులచే ఏకగ్రీవామోదం

ఆల్జీర్స్ మహాసభకు 48 దేశాల ఆమోదం

మరో రెండుదేశాలుకూడా ఆహ్వానాన్ని అంగీకరించగలవనీ, ఇంకొకపదింటిఆమోదానికై ప్రయత్నిస్తున్నామనీ బెన్ బెల్లా ప్రకటన

ఆల్జీర్స్, జూన్ 12

ఈ నెలాఖరున ఆల్జీర్స్‌లో జరిగే ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభకు 48 దేశాల నాయకులు హాజరు కాగలరని ఆశిస్తున్నామని ఆల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా అన్నారు.

ఇప్పటికి 48 దేశాలు మహాసభకు హాజరు కావలసిందిగా కోరుతూ పంపిన ఆహ్వానాలను ఆమోదించాయన్నారు. ఫిలిప్పైన్స్, సూడాన్ దేశాలు కూడా త్వరలో ఆహ్వానాలను ఆమోదించవచ్చునని అన్నారు.

మరో పది దేశాలు మహాసభలో పాల్గొనేందుకు వీలుగా బెన్ బెల్లా ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నారు.

జూన్ 24 వ తేదీన జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం రష్యా, మలేషియా, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం ప్రాతినిధ్య సమస్యను చేపట్టగలదని అన్నారు.

చైనా, ఇండోనేషియాలు ఎంత గట్టిగా ప్రతిపాదించిన రష్యా, మలేషియాలను ఆహ్వానించడానికి విదేశాంగ మంత్రులపై నిర్ణయించడానికి ఎక్కువ అవకాశాలున్నాయని విశ్వసనీయంగా తెలుస్తోంది.

దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం ప్రాతినిధ్యం గురించి ఎక్కువమంది వ్యతిరేకించకపోతే మాత్రం ఆహ్వానించడానికి వీలుకలదని కన్పిస్తోంది.

మధ్య పైనాన్‌లో పౌరప్రభుత్వం పతనం అయి సైనిక పాలన నెలకొనడంతో, మహాసభకు దక్షిణ వియత్నాంను ఆహ్వానించే అవకాశాలు అసలు లేకుండా పోయాయని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇంతవరకు మహాసభకు హాజరుకావడానికి అంగీకరించిన దేశాలివి,

కామరూన్ రిపబ్లిక్, కాంగో (బ్రెజ్విల్లి), సిరియా, కీన్యా, లైబీరియా, మలావి, మాలి, బెనిన్, మాలి, బురుండి, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, సిరాలియన్, ఉగాండా, గినీ, సోమాలియా, ట్యూనీషియా, జాంబియా, నైగీరియా, ఇథోపియా, ఉర్గ్వే, సైప్రస్, మొరాక్కో, ట్యూనీషియా, లిబియా, ఈజిప్టు, సిరియా, లెబనాన్, జోర్డాన్, ఇరాక్, ఎమెన్, కువాయత్, సౌదీ అరేబియా, ఆల్జీరియా, కాంబోడియా, ఉత్తర కొరియా, సిలోన్, బర్మా, ఇండోనేషియా, భారత్, ఇరాన్, జపాన్, మంగోలియా, పాకిస్తాన్, ఉత్తర వియత్నామ్, చైనా, ఆఫగనిస్తాన్, నేపాల్, థాయిలాండ్, లావోస్.

ఆసియా-ఆఫ్రికాదేశాలలోని నిముక్తి ఉద్యమాల ప్రతినిధులను పరిశీలకులుగా పంపవలసిందిగా ఆహ్వానాలు వెళ్ళాయి.

ఆల్జీర్స్‌కు బర్మా ప్రతినిధి వర్గం

విదేశాంగమంత్రి నాయకత్వం

రంగూన్, జూన్ 12

ఆల్జీర్స్‌లో యీనెల 29 న జరుగనున్న ఆఫ్రో - ఆసియా దేశాల మహాసభలో పాల్గొనేందుకు తమదేశం తరఫున వెళ్ళే ప్రతినిధి వర్గానికి బర్మా విదేశాంగమంత్రి యూథాన్ నాయకత్వం వహిస్తున్నారని అధికారికంగా తెలిసింది.

మహాసభకు ముందు జరిగే విదేశాంగ మంత్రుల సమావేశంలో కూడా యీయన పాల్గొంటారు.

యువశక్తి అప్రతిహతమని అఖిలభారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ శారదామిత్ర ఉద్ఘాటన

విజయవాడ, జూన్ 13

ఆంధ్రదేశంలో యువజనులను మేల్కొలిపి, కార్యరంగంలో సమీకరించే తక్షణ నిర్దిష్ట కార్యక్రమాన్ని ప్రదేశ్ యువజన చతుర్థ మహాసభ నేడు ఆమోదించటంతో యువజనోద్యమం కొత్త పుంతలు తొక్కింది.

రానున్న కొలది మాసాలలో రాష్ట్రం నలుదిశలా ఈ కనీస కార్యక్రమాన్ని అమలుజరపడంలో వేలాది యువజనులను సమీకరించి, యువజనోద్యమాన్ని సూతన దశకు, ఉన్నత స్థాయికి కొనిపోగలమనే గాఢవిశ్వాసాన్ని, తక్షణ కార్యక్రమంపై జరిగిన చర్చలలో పాల్గొన్న అనేకమంది ప్రతినిధులు వ్యక్తం చేశారు.

ప్రదేశ్ యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ దాసరి నారాయణరావుగారు తక్షణ కార్యక్రమం ముసాయిదాను ప్రవేశపెడుతూ, దేశంలో ప్రస్తుత పరిస్థితిని వివరించి, రాష్ట్రంలోని యువతీ యువకులు కనీస కార్యక్రమాన్ని ఉద్యమరూపంగా నిర్వహించవలసిన ఆవశ్యకతను నొక్కిచెబుతూ ప్రసంగించారు.

తక్షణ కార్యక్రమంపై జరిగిన చర్చలో నిర్మాణాత్మకమైన అనేక సూచనలను చేస్తూ క్రియాశీలురు ప్రభ్నానందం, సుబ్బారెడ్డి, ఎస్. గాంధీ, సుబ్బారావు, ఆనంద్, వెంటయ్య, రామచంద్రరావు, మొహద్దీన్, చంద్రశేఖర రెడ్డిగార్లు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ చతుర్థ యువజన మహాసభ పని సమీక్ష చేసుకొని, రిత్యానాలను చేయడమేకాక, వెంటనే కార్యరంగంలో దుమికేందుకు తక్షణ కార్యక్రమాన్ని రూపొందించుకున్నందుకు తా నెంతో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

గతంలో ఉద్యమం చేసిన పోరాట్లు గమనించి, సరియైన నిర్ణయాలను తీసుకోవటం ఏ మహాసభయినా చేయవలసిన పని. ఉత్తమ నిర్ధయాదాచేసినా, వానిని అమలు జరుపకపోతే ఉద్యమం జీవచ్ఛవంలా తయారవుతుంది అని శ్రీ శారదామిత్రా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ సందర్భంగా కొన్ని ప్రధానాంశాలను, ఇతర రాష్ట్రాలలో యువజన కార్యకర్తలు

(మిగతా 3 వ పేజీలో)

చేయాలనీ, కాల్వను పొడిగించాలనీ, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలనీ పేర్కొంటూ వచ్చిన సవరణలనుకూడా సభ ఆమోదించింది.

శ్రీ శారదామిత్ర ప్రసంగం

అఖిలభారత యువజనసమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ శారదామిత్ర ప్రదేశ్ మహాసభకు హాజరైన ప్రతినిధులను భారత యువజనసమాఖ్య తరఫున మరాకాండలు అందజేస్తూ ఆంధ్ర యువజన సమాఖ్య సాగిస్తున్న కృషిపట్ల కేంద్ర కార్యవర్గం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చతుర్థ యువజన మహాసభ పని సమీక్ష చేసుకొని, రిత్యానాలను చేయడమేకాక, వెంటనే కార్యరంగంలో దుమికేందుకు తక్షణ కార్యక్రమాన్ని రూపొందించుకున్నందుకు తా నెంతో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

గతంలో ఉద్యమం చేసిన పోరాట్లు గమనించి, సరియైన నిర్ణయాలను తీసుకోవటం ఏ మహాసభయినా చేయవలసిన పని. ఉత్తమ నిర్ధయాదాచేసినా, వానిని అమలు జరుపకపోతే ఉద్యమం జీవచ్ఛవంలా తయారవుతుంది అని శ్రీ శారదామిత్రా అన్నారు.

అయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ సందర్భంగా కొన్ని ప్రధానాంశాలను, ఇతర రాష్ట్రాలలో యువజన కార్యకర్తలు

(మిగతా 3 వ పేజీలో)

ప్రాథమిక విద్యను పరిపుష్టం చేయాలి

రాష్ట్రవిద్యాసంస్థల డైరెక్టర్ల సభ సూచన

శ్రీనగర్, జూన్ 12

ప్రాథమిక విద్యలో గుణాత్మకమైన మార్పులు తీసుకురావడానికి వీలుగా విన్నవి సమాప్తమైన రాష్ట్రవిద్యాసంస్థల డైరెక్టర్ల నాలుగురోజుల సమావేశంలో, అనేక నిపుణులు చేయబడ్డాయి. ఈ సమావేశానికి దేశంలోవున్న అన్ని విద్యాసంస్థల తరఫున ప్రతినిధులు హాజరయ్యారు. ప్రాథమిక విద్యాస్థాయి పడిపోవడానికి కారణాలను పూర్తిగా పరిశీలించి, ఆ లోపాలను సరిదిద్దుతూ సరియైన మార్గాలను సూచించారు. పాఠనాంశాలలో ప్రవేశపెట్టవలసిన మార్పులను గురించి, ఉపాధ్యాయులకు సూతన పద్ధతులలో గరపవలసిన శిక్షణ గురించి ఆ సమావేశంలో చర్చించారు.

రాష్ట్ర సచివాలయంముందు కార్మిక ప్రదర్శనకు నిర్ణయం

విద్యుత్, ఆర్.టి.సి., మునిసిపల్, వైద్యతదితర ఉద్యోగులసంఘాల ప్రతినిధులసమావేశంనిర్ణయం

హైదరాబాదు, జూన్ 12

ప్రభుత్వశాఖల ఆధ్వర్యం క్రింద పనిచేసే సంస్థలలోనూ, ఆర్.టి.సి. తదితర సంస్థలలోనూ పనిచేసే ఉద్యోగులకు తాత్కాలిక కరువుభత్యాన్ని ఇవ్వాలని, ప్రభుత్వోద్యోగులతో సమానంగా విద్యుత్, ఆర్.టి.సి. తదితర పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కూడా కరువుభత్యం ఇవ్వాలని డిమాండు చేస్తూ ఈ నెల 15 వ తేదీన రాష్ట్ర సచివాలయంముందు పెద్ద ప్రదర్శన జరపాలని నిన్న ఇక్కడ జరిగిన కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం తీర్మానించింది.

విద్యుత్ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ వి. యస్. మహాదేవ్‌సింగ్ అధ్యక్షత వహించారు.

విద్యుత్, పి. డబ్లు. డి. వర్క్సు పాత్, హైవేస్, ప్రభుత్వ ప్రెస్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, వైద్య ఉద్యోగులు, తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మే 19 వ తేదీ సమావేశం తర్వాత వివిధ యూనియన్ల కార్యకలాపాలను కన్వీనర్ శ్రీ రాజబహదూర్ గౌడ్ వివరించారు.

కార్మికుల కరువుభత్యాన్ని డిమాండ్ చేస్తూ జూలై 15 వ తేదీన బహిరంగసభలు, ప్రదర్శనలు జరపాలని సమావేశం నిర్ణయించింది.

ఎస్. జి. టి.లతోపాటు విద్యుత్‌కార్మికులకు కరువుభత్యం యివ్వకుండా వివక్షత ప్రదర్శించుతున్న ప్రభుత్వపై బహిరంగ్యతిరేకంగా విద్యుత్‌కార్మికులు పోరాడుతున్నారని శ్రీ గోవిందారావు వివరించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జూన్ 14 నుండి యూనియన్ నాయకులు శ్రీ యస్. వి. గిరి నిరాహారదీక్ష జరపడానికి నిర్ణయించుకున్నారని తెలిపారు.

ప్రభుత్వశాఖల ఆధ్వర్యంక్రింద, స్వయంప్రతిపత్తి కల్గిన సంస్థలలోపనిచేసే ఉద్యోగుల రాష్ట్రసదస్సును జూలై 11 న జరపాలని తీర్మానించారు.

నివురుగప్పిన యువశక్తిని జ్వలింపజేసే కార్యక్రమం

ప్రదేశ్ యువజనమహాసభలో రూపొందిన నిర్దిష్టమైన, తక్షణ కార్యాచరణ పథకం

విజయవాడ, జూన్ 13

అప్రతిహతమైన యువశక్తిని కార్యోన్ముఖ మొనర్చి, మహోద్యమంగా రూపొందించడానికి ఆంధ్రప్రదేశ్ యువజన చతుర్థ మహాసభ రెండురోజుల తక్షణ కార్యక్రమం గురించి చర్చించి పొద్దుపోవరణలతో ఆమోదించింది.

I. (1) మనదేశంపై జరిగిన పాకిస్తాన్ దురాక్రమణను, సామ్రాజ్యవాదుల కుట్రను అరికట్టడానికి, దేశ అఖండతాన్ని కాపాడుకోటానికి రాష్ట్రవ్యాప్త ఆందోళనప్రచారానికి పూనుకోవాలి.

(2) వియత్‌నామ్, డొమినికన్ రిపబ్లిక్‌పై అమెరికా సామ్రాజ్యవాదులు జరుపుతున్న దురాక్రమణ దౌర్జన్యం వ్యతిరేకంగా ప్రచారాన్ని సమీకరించారి.

II. యువలోకాన్ని, ముఖ్యంగా రాష్ట్ర ప్రజలు నడుల్కొనే మమ్మల సమస్యలలో నిరుద్యోగము. ఆహారసమస్యలు చాలా తీవ్ర సమస్యలుగా వున్నాయి.

ఈ సమస్యలపై యా ప్రణాళిక కార్యక్రమాన్ని రాబోవు రోజులలో మహాసభ కొనసాగించాలి:

(అ) జూలై 15 వరకు యువజన మహాసభ నిర్ణయాలు, నిర్దిష్టమైన ప్రచారాన్ని సాగించాలి. వీటన్నిటి పరిశీలన జరపాలి రాష్ట్రము మొత్తంమీద 200 సభలు లేదా సదస్సులు దాదాపు జరిపి యువలోకాన్ని సమీకరించాలి.

(ఆ) జనవరి నెలాఖరు వరకు పై సమస్యలపై రాష్ట్రవ్యాప్త సంతకాల కార్యక్రమము సాగించాలి. కనీసము 1 లక్ష సంతకాలు సేకరించాలి.

(ఇ) ఏలూరు, కాకినాడ పట్టణాలలో అఖిల పక్ష సమావేశాలు జరుపాలి. ప్రభుత్వ దుష్టపన్నాగాలను సంపాదించి,

V. యువకులలో ఉత్సాహాన్ని రేకెత్తించి సైద్ధాంతిక కార్యక్రమాన్ని రాత్రి పాఠశాలలు, వ్యాయామము, అటలబోటీల నిర్వహణ సాగించాలి. సాంఘిక దురాచారాలను వ్యతిరేకంగా ప్రచారాన్ని సాగించాలి.

(అ) రాష్ట్రము మొత్తంమీద కనీసము 50 రాత్రి పాఠశాలలు నిర్వహించి 500 మందిని అక్షరాస్యులుగా చేయాలి.

(ఆ) రాష్ట్రంలో నాటక సమాజములు లేదా యితర సైద్ధాంతిక దళాలు, (బుర్రకథ బోయిడు, తప్పెట్లకళ, బృందావనపజన, తదితరజానపదకళారూపాలను) ఏర్పాటు చేయాలి. కనీసము 100 కొత్త దళాలు పైన ఏర్పాటు చేయాలి.

(ఇ) మాక్ పార్లమెంటు లేదా అసెంబ్లీలను కార్యక్రమాలను దోస్త్ ఏర్పాటుచేయాలి.

(ఈ) గ్రంథాలయాలను ఉన్నవాటిని సరిగా పనిచేయించుటకు, వీలున్నంతవరకు ఏర్పాటు చేయించుట.

(ఉ) జనజాగృతపజన సంఘాలున్నదోట అవరోధాలపై కార్యక్రమాన్ని నిర్వహించాలి.

VI. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మన సంఘ నిర్మాణాన్ని పటిష్ట మొనరించాలి.

(అ) 50 వేల సభ్యత్వాన్ని రాష్ట్రము మొత్తంమీద చేర్చాలి.

(ఆ) 10 జిల్లాసంఘాలూ, 1 రాష్ట్ర సంఘాలూ, గ్రామ సంఘాలూ ఏర్పాటు చేయాలి.

(ఇ) సైద్ధాంతిక రంగానికి, క్షేత్రరంగానికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి.

(ఈ) మొత్తము రాష్ట్రములో 100 అనుబంధ గ్రామ యువజన సంఘాలు ఏర్పాటుచేసి కార్యక్రమాన్ని నడపాలి.

అమెరికా వ్యతిరేక ప్రదర్శనల కార్యక్రమం

వియత్నాం, డొమినికన్ రిపబ్లిక్ వ్యవహారాలపై అమెరికా అనుసరిస్తున్న దుష్ట విధానాలను, పాకిస్తాన్‌కు అయుధ సహాయంచేస్తూ భారతదేశంపై రెచ్చగొడుతున్న అమెరికా సామ్రాజ్యవాదులవిధానానికీ, విరసనగా జూలై 1 న రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోగల అమెరికా సమాచార, సాంస్కృతిక కేంద్రాల ఎదుట నిరసన ప్రదర్శనలను, సత్యాగ్రహోద్యమజరపాలనే సవరణను సభ ఆమోదించింది.

అలాగే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలనీ, గోదావరిద్యారేజి దవళేశ్వరంవద్దనిర్మించాలనీ, రుంగధర ఎగువకాల్వ పనిని సత్వరం పూర్తి

(మిగతా 2 వ పేజీలో)

సరికొత్త మార్గంలో భారత్ - యుగోస్లావ్ సహకారం

న్యూఢిల్లీ, జూన్ 13

ఉభయదేశాల్లోనూ ఉమ్మడి పరిశ్రమలను నెలకొల్పేందుకు తగువర్యలు తీసుకోవడం ద్వారా భారత యుగోస్లావియా దేశాలు అంతర్జాతీయ పారిశ్రామిక సహకారరంగంలో ఒక సరికొత్త సరళిని ప్రవేశపెట్టాయి.

ఈసహకారస్వాస్థ్యం ఏ పద్ధతిలో అమలు జరిగేదీ వివరాలు ఇంకా నిర్ణయం కావలసి వున్నప్పటికి. ఇది అమలు జరుగగల కొన్ని పరిశీలనలూ. అందుకు సంబంధించిన సూత్రాలూ ఉభయ పక్షాలూ అమోదించాయని, మూడు వారాలుగా భారతదేశంలో పర్యటించిన యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధి వర్గ నాయకుడు ఇవాన్ జ్యుకోవిచ్ నేడొక పత్రికాగోష్ఠిలో తెలిపారు.

ఈకొత్త సరళి సహకారం ఉభయత్రా ఉంటుందనీ, తత్ఫలితంగా ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారం పటిష్ఠం కావడమే కాకుండా ఉభయ దేశాల్లో ఆర్థికాభివృద్ధి మరింత త్వరితం కావడానికి కూడా దోహదకారి అవుతుందని వివరించారు.

వివిధ రకాల యంత్రాల విడిభాగాలను రెండు దేశాల్లోనూ తయారుచేసి, వాటిని రెండిటిలో ఏదో ఒక దేశంలో సమకూర్చడానికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

ఈ విడిభాగాల కూర్పు జరపడంలో, అయా యంత్రాలను ఎగుమతి చేయవలసిన దేశాలకు లాభకరంగా సమీపంలోవున్న దేశంలో అది జరిగేలా చూస్తారన్నారు.

దేశంలోని అవసరాలనే, తీర్చడంతోబాటు, పొరుగు దేశాలకు ఎగుమతులను పెంచేలా చూడడం ఒక అనన్యసాధ్యమైన విషయమన్నారు. ఆసియా, ఆఫ్రికా మండలాని కంతటికీ భారతదేశమూ, ఇథియోపియా, ఈజిప్టు వేకియా, పోర్చుగీస్ మొదలైన దేశాలకు యుగోస్లావియా ఈ ఎగుమతులను జరుపుతా యన్నారు.

ఈ సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ మనూభాయిషా ఈ నెలాఖరులో యుగోస్లావియా వెళ్లనున్నారనీ, మరొకయుగోస్లావ్ ప్రతినిధి వర్గం భారతదేశంవస్తుందనీ ఆయనతెలిపారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 13

నేడు విజయవాడలో 104 పారన్‌హీటు డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత ఉన్నది.

అమెరికా విమానదాడులు శాంతి చర్చలకు ఆటంకం

వియత్నాం సమస్యపై శాస్త్రి - పియర్సన్ లఏకాభిప్రాయం

అట్టావా, జూన్ 12

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులు కొనసాగుతున్నంత కాలమూ వియత్నాం సమస్యపై సంప్రదింపులు జరగటానికి అవకాశం లేదని, ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, కెనడా ప్రధాని పియర్సన్‌లమధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు విశ్వసనీయంగా తెలుస్తోందని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడుల్ని కట్టిపెట్టాలని భారత ప్రభుత్వం కోరుతుండగా, శాంతిని దాడుల్ని నిలిపివేయాలని కెనడా కోరుతున్నదని ఆ విలేకరి వివరించాడు.

సంప్రదింపులకు దౌత్యమార్గాల ద్వారా ప్రయత్నం చేయడానికి వీలుగా, ఉత్తర వియత్నాంపై విమాన దాడుల్ని శాంతియుతంగా ఆపవలసిందిగా కెనడా అమెరికాను కూడా కోరిందని పియర్సన్ నిన్న పార్లమెంటు సభ్యులకు తెలిపారు.

ఈ విషయాన్ని భారత ప్రతినిధి వర్గం గాని, కెనడా ప్రభుత్వవర్గాలుగాని, ధృవీకరించలేదు. ఆర్భాటం లేకుండా పని జరగడం ప్రధానంకాని, వాగాడంబరంవల్ల ప్రయోజనం వుండదని, ఉభయపక్షాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వియత్నాం ప్రజల కష్టాలను ఈదేశం ముఖ్యమని ఇరువర్గాలు భావిస్తున్నాయని తెలుస్తోంది.

శాంతిచర్చలకు మాత్రమే విమాన దాడులు ఆపాలని కెనడా కోరుతున్నట్లు తెలుస్తోంది.

విమాన దాడుల్నిముందు కట్టిపెట్టకపోతే సంధానాల కోసం జరిగే ప్రయత్నాలు విఫలమయ్యాయని ఇరువర్గాలు భావిస్తున్నాయని తెలుస్తోంది.

శాంతిచర్చలకు మాత్రమే విమాన దాడులు ఆపాలని కెనడా కోరుతున్నట్లు తెలుస్తోంది.

విమాన దాడుల్నిముందు కట్టిపెట్టకపోతే సంధానాల కోసం జరిగే ప్రయత్నాలు విఫలమయ్యాయని ఇరువర్గాలు భావిస్తున్నాయని తెలుస్తోంది.

తాత్కాలికంగా మాత్రమే విమాన దాడులు ఆపాలని కెనడా కోరుతున్నట్లు తెలుస్తోంది.

విమాన దాడుల్నిముందు కట్టిపెట్టకపోతే సంధానాల కోసం జరిగే ప్రయత్నాలు విఫల

(మిగతా 2 వ పేజీలో)

వెలికమ్యూనికేషన్లయేర్పాటులో ఆంధ్రప్రదేశ్‌కు జరిగే అన్యాయం

ఆంధ్రసర్కిల్ టెలిగ్రాఫ్ ఉద్యోగుల సభలో పలువురు వక్తల నిశిత విమర్శ

నెల్లూరు, జూన్ 12

టెలి కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌పట్ల పూర్తిగా చిన్నచూపుచూపుతున్నారని, నిన్నటి నుండి ఇక్కడ జరుగుతున్న ఆల్ ఇండియా టెలిగ్రాఫ్ యూనియన్ ఎన్జీవోస్ యూనియన్ వార్షిక సభలు తీర్మానించాయి.

ఆంధ్రసర్కిల్ టెలిగ్రాఫ్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలకు యస్. యస్. నరసింహంగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రసర్కిల్ టెలిగ్రాఫ్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నరసింహంగారు ఆంధ్రప్రదేశ్ టెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. ఆర్. ఎస్. 4 వ రాష్ట్ర ఉద్యోగుల సంఘ కార్యదర్శి కె. సూర్యారావుగారు, ఆంధ్రప్రదేశ్ టెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. ఎస్. ఎస్. మూర్తి,

విశాలాంధ్ర

కమతాల గరిష్ట పరిమితిని తగ్గింప జేయడానికి ఆందోళనోద్యమం

సముచిత చర్య

క్రిరోసిన్, డీసెల్ ఆయిల్ మొదలైనవాటి సరఫరా, పంపకాలలో కృత్రిమంగా కొరత సృష్టించి తద్వారా సంక్షోభం లేవదీయాలని చూసిన విదేశీ నూనె కంపెనీలకు చెంపపెట్టు పెట్టింది ఇటీవల భారత ప్రభుత్వం.

నేడు నూనె పరిశ్రమ ఉత్పత్తి, పంపకాలవిషయంలో భారతదేశం అవలంబించే విధానాన్ని అది వదలుకొనేటట్టు చేయడానికే విదేశీ నూనె కంపెనీలు ఒత్తిడి చెస్తున్నాయి. అయితే కృత్రిమంగా దేశంలో కిరోసిన్, డీసెల్ నూనెల కొరతను సృష్టించ ప్రయత్నించుతున్నాయి. భారత ప్రభుత్వ కొత్త ఉత్తర్వు ఆ ప్రయత్నాలను విఫలం చేసింది.

మనదేశంలో నూనె వ్యాపారం, పంపకం చేసే విదేశీనూనెకంపెనీలున్నాయి. అవి భారత ప్రభుత్వ నూనెకంపెనీల శాఖలు నూనెను తదితర నూనె సరుకులను తప్పనిసరిగా అమ్మాలని భారత ప్రభుత్వ ఉత్తరువు ఆజ్ఞాపించుకోంది.

ప్రయివేటు నూనెపద్దికర్మాగారాలు తాము ఉత్పత్తిచేసే నూనెను భారతదేశంలో అమ్మాలని. దాని ఉత్పత్తి పద్దులను సక్రమంగా ప్రభుత్వానికి అందచేయాలని, తమ నిల్వలను, దిగుమతి వివరాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందచేస్తూ ఉండాలని కూడా ఈ ఉత్తరువు స్పష్టం చేసింది.

దేశంలో నూనె నిల్వర్నీ, నూనె తీసుకువచ్చే ఓడల్ని తనిఖీచేయడానికి, ఆక్రమ నిల్వలను రవాణాను స్వాధీనం చేసుకోవడానికి భారత ప్రభుత్వం కొన్ని సంస్థలకు అధికారమిచ్చింది.

పెట్రోలియం రిసాయనికశాఖా మంత్రి హుమాయూన్‌కబీర్ ఈ ఉత్తరువును గురించి వివరిస్తూ ఈ ఉత్తరువును అమలు పెటవలసిన పరిస్థితి ఏర్పడబోదని ఆశించుతున్నామన్నారు. కాని అవసరమైతే ఈ ఉత్తరువులను అమలుపరచడంలో ఏమాత్రం జంకబోమని స్పష్టం చేశారు.

విదేశీ నూనెకంపెనీలు ఇదివరలో చేసుకున్న ఒప్పందాలను, ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచితే ఎట్టి సంక్షోభం ఏర్పడబోదని ఆయన అన్నారు. కొన్ని విదేశ కంపెనీలు వాగ్దానాలను భంగం చేస్తున్నాయని వెల్లడి చేశారు.

మే నుండి సెప్టెంబరు వరకూ హైస్పీడ్ డీసెల్ ఆయిల్, కిరోసిన్ దిగుమతికి విదేశీ మారక ద్రవ్యం లభించబోదని మన దేశంలోని ప్రయివేటు ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం తెలియజేసింది. దాని నాధారం జేసుకొనే విదేశీ కంపెనీలు మన దేశంలో కిరోసిన్, డీసెల్ నూనెల కొరతను సృష్టింప చూస్తున్నాయి.

డీసెల్ ఆయిల్, కిరోసిన్‌లలో ఏటా మనకు 500 600 టన్నులదాకా లోటు ఉంటుంది. ఈ మొదటికి పరిపరిదేటటు ప్రయివేటు కంపెనీలు విదేశాలనుండి దిగుమతి చేసుకోడానికి అనుమతించబడ్డాయి. ఇప్పుడీ కొరతను రూపాయిమూలకం ఉన్న దేశాలనుండి దిగుమతి చేసుకోడం ద్వారా పూర్తిచేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివలన తంగా ప్రభుత్వానికి 5 కోట్ల రూపాయల విదేశమారకద్రవ్యం పొదుపౌతుంది.

రూపాయమూలకం దేశాలనుండి దిగుమతి చేసుకొన్న నూనెలను ఈ ప్రయివేటు కంపెనీలు సరఫరా పంపిణీలు చేసేటట్లు ఒప్పించడానికి గత జనవరిలో భారతప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని మనదేశంలోని విదేశ నూనెకంపెనీలు తిరస్కరించాయి.

విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపు చేసుకొనేందుకూ విదేశీ గుత్తపెట్టుబడిదారుల ఒత్తిడిని తగ్గించడంకోసం భారతప్రభుత్వం ఇటీవల సోవియట్ యూనియన్ యుగోస్లావియామున్నగు దేశాలతో రూపాయల్లో చెల్లించే పద్ధతిపై నూనె, నూనెసరుకులను సప్లయిలు పొందేటందుకు ఒడంబడిక చేసుకొంది.

విదేశ నూనె కంపెనీలు రష్యా మొదలైన దేశాలనుండి వచ్చే నూనె, తదితర నూనె సరుకులను పంపిణీ చేయడానికి ఎందుకు వైముఖ్యం చూపాలో అర్థంకాదు అని మరికొన్ని దేశాలలో ఈ దేశాల నూనెను పంపిణీ చేస్తూనే ఉన్నాయి.

భారత ప్రభుత్వం నూనె పరిశ్రమ విషయంలో అవలంబించిన విధానాన్ని తలక్రిందులు చేసి తమ గుత్తాధిపత్యాన్ని పెంపొందించుకోవాలని చేసే ప్రయత్నమే ఇపుడు విదేశ కంపెనీలు సంక్షోభం సృష్టించడానికి కారణం

భారత ప్రభుత్వం ఇటీవల చేసిన ఉత్తర్వు ఫలితంగా బర్మా ఆయిల్ కంపెనీ కొంతవరకు దిగి వచ్చింది. రూపాయి మారక ప్రదేశాలనుండి దిగుమతి అయ్యే నూనెను, నూనె సరుకులను పంపిణీ చేయడానికి సంసిద్ధతను వెలిబుచ్చింది.

ఐతే ప్రభుత్వం ఈ విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదు. అనేక దేశాలలో అల్లకల్లోలాలను సృష్టించి, ఆ దేశాల స్వాతంత్ర్యానికి ముప్పు కల్పించి, వాటి స్వంత వ్యవహారాలలో జోక్యం కలుగ జేసుకునే దుష్ట సాంప్రదాయం విదేశీ నూనె కంపెనీలకు వుంది. అలాంటి దుష్కృత్యాలకు వాటిని పెట్టింది పేరు. ఏ మాత్రం ఆత్మగౌరవ మున్నా ఈ కంపెనీల బెదిరింపులకు, పన్నాగాలకు తల వొంచరాదు.

అరునిక పరిశ్రమలకు నూనె జీవనాడివంటిది. పరిశ్రమలు రవాణా సాఫీగా జరగాలంటే, నూనె చాలా కీలకమైనది. నూనెసరుకుల ఉత్పత్తి వల్ల పెట్రోకెమికల్ పరిశ్రమలు, ఎరువుల పరిశ్రమలు మొదలైనవి పెంపొందుతాయి.

ఇప్పటికి మనదేశం హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌లో 75 శాతం, కిరోసిన్‌లో 66 శాతం స్వయం సమృద్ధిని సాధించింది. 1971 నాటికి ఈ విషయంలో మరింత విజయం సాధించగలమని అంచనా.

నూనె కనిపెట్టినంతనే మన నమ్మకం తీరిపోలేదు. దానిని పరిశుద్ధం చేయడం సరకులరూపంలో విడుదల చేయడం ముఖ్యం. కిరోసిన్, గాసొలిన్, డీసెలఆయిల్ మున్నగు నూనెసరుకుల ఉత్పత్తి చేయడం అవసరం

ఈ విషయంలో సోవియట్ దేశాల సహకారంతో సాధించిన విజయాలు గణనీయమే. కాని మనదేశంలోని విదేశీనూనె కంపెనీల మొండి చూపుతున్న దాక్షిణ్యం సహించరానిది. వాటిని సంతృప్తి పరచచూచేవైఖరి వల్లనే ఈ నాడు డీసెల్ ఆయిల్, కిరోసిన్‌లలో కృత్రిమ సంక్షోభం సృష్టించడానికి అవి సాహసించాయి.

భారత ప్రభుత్వపు ఇటీవలి ఉత్తరువు సముచిత మనడంలో సందేహం లేదు. కాని ఇంతచర్యతోనే సంతృప్తి పడరాదు. మన డొక్కలో బద్దెలాంటి పొంచి ఉన్న విదేశీ నూనె కంపెనీలను జాతీయం చేయడం ప్రధాన కర్తవ్యం.

ఆ పని ఎన్నడో చేయవలసింది. దాని ఇప్పుడైనా మంచిదే అయింది లేదు. ఈ పని ఎంత త్వరగా జరిగితే అంతమంచిది. అప్పుడే మన ఆర్థిక స్వాతంత్ర్యానికి, రాజకీయ స్వాతంత్ర్యానికి కొంత ప్రమాదం తొలగిపోతుంది.

ఒరిస్సా కాంగ్రెస్‌లో ఐక్యతా సంభాషణల వైఫల్యం

కాలేదని కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12

ఒరిస్సా కాంగ్రెస్‌లోని మంత్రివర్గ మధ్య తెగుతూటుదారుల మధ్య ఐక్యతాసంజరుపుతున్న సంభాషణలు విఫలం కాలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నాడెక్కడన్నారు.

ఒరిస్సాలో వారంరోజులపాటు పర్యటించి యిక్కడకు తిరిగివచ్చిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ "ఐక్యత సంభాషణల విఫలమయ్యాయని నాకు తెలియదు" అని అన్నారు. ఇరువక్షాలమధ్య ఐక్యత సంతరించగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

యూరిప్ ఉమ్మడి మార్కెట్ దేశాల సభ

బాన్, జూన్ 11

1965 సంవత్సరాంతంలో ఆడ యూరోపియన్ ఉమ్మడి మార్కెట్ దేశాల రాజధాని సభ సమావేశం జరుపాలన్న ప్రతిపాదనలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ పట్టిన జర్మనీ ప్రధాని లుడ్విగ్ ఎర్హార్డ్ అంగీకరించారని వచ్చిన జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు యీరోజు ప్రకటించాడు. ఈ సమావేశం ఆర్హాండలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

భారత్-హంగరీల మధ్య సాంస్కృతిక పథకం

న్యూఢిల్లీ, జూన్ 12

1965-67 సంవత్సరాలకు భారత్-హంగరీల మధ్య ఒక సాంస్కృతిక పథకం రూపొందింపబడింది.

ఈ వారం ప్రారంభంలోనే బుడాపెస్టులో రూపొందించిన సదరు పథకంపై సంతకాలు హంగరీ విద్యామంత్రి శ్రీ జోల్టాన్ కాలాయ్, భారత రాయబారి శ్రీ ఎస్. ఎ. డాంగే సంతకాలు చేశారు.

ఈ పథకంక్రింద ప్రసంద వనిత్రి తెచ్చిన హంగరీ నీటి నివేదికను, భారత దేశంలో వర్షం పడి, భారత ప్రభుత్వానికి నీటివనరుల విషయంలోను, నీటి వి నియోగేయురంగాలను సలహాలు యిస్తాయి.

ఈ పథకంపై సంతకాలు జరిగే సమయంలో, కేంద్ర సాంస్కృతిక మంత్రి శ్రీ హుమాయున్‌కబీర్, హంగరీలో భారత రాయబారి శ్రీ ఎస్. ఎ. డాంగే, హంగరీ మంత్రివర్గానికు సంబంధించిన అనేక మంది ఉన్నతాధికారులు హాజరయారు.

దొంగ విద్యాసంస్థలను అరికట్టుటకు చట్టం

కేంద్రం రూపొందించిందని శ్రీ చాగ్లా ప్రకటన

జైపూర్, జూన్ 12

దేశంలోని దొంగ విద్యాసంస్థల దర్శనాలను అరికట్టుటకు వీలుగా ఒక దట్టం రూపొందించబడిందనీ, ఏ విధ రాష్ట్రాలకు ఆ విధ సంబంధపడుతుందనీ, కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, రాజస్థాన్ విద్యామంత్రి శ్రీ యస్. యస్. అచార్యకు తెలియజేశారు.

గత విద్యామంత్రుల సమావేశం నాటికే అచట్టాన్ని నడపి ఉండవలసింది శ్రీ అచార్య అన్నారు.

భారత్-తెనడా ఏకాభిప్రాయం

(1 వ పేజీ తరువాయి)

వచ్చం కావని భారత ప్రధాని స్పష్టంచేసినట్లు తెలుస్తోంది.

'రాష్ట్రాలకు విరమణ' 'ఆపుచేయడానికి' పిల్లలేడాలేదని, మాటల లేదాయేగాని, భావం ఒకటేనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

'రాష్ట్రాలకు విరమణ' పేర దీర్ఘకాలం ఏమానదారులు అతే అదే 'దాదుర్ని కట్టి పెట్టడం క్రింద లెక్క వేసుకోవచ్చునని అంటున్నారు.

రాష్ట్రాలకు విరమణ, దాదుర్ని పూర్తిగా కట్టిపెట్టడం - ఈ రెండిటివల్ల సంవత్సరం పూర్తి సారంభమయి. ఈ సమస్య పోస్టాంగా కాకపోయినట్లయితే యుద్ధం తప్పదని అంటున్నారు.

అమెరికాతో కెనడాకు విభేదాలు

అమెరికాతో కెనడాకు భేదాభిప్రాయాలున్నా బహిరంగంగా అమెరికా వ్యతిరేక పైకి తిరిగి రీతుకోవడానికి వీయర్సన్ ప్రభుత్వ సిద్ధంగా లేదు. భారత దేశంకూడా అలా చేయమని కెనడా పై ఒత్తిడి చేయటంలేదు.

ఈ విషయమై సంయుక్త ప్రకటనలో ఏ మూలలో ప్రస్తావిస్తారో వేచియాడ వలసివుంది

రైతాన పాకిస్తాన్ దేశంతో భారతదేశానికున్న వివాదాలను గురించి శ్రీ శాస్త్రి, పియర్సన్‌కు వివరించారు.

భారత ప్రధాని శ్రీ శాస్త్రితో తాను జరుపుతున్న చర్చలవల్ల పత్రికా మోజాలం పుంటుందని పియర్సన్ అన్నారు. వివిధ వివాదగ్రస్త సమస్యలవల్ల ఒకరి పై ఒకరిని నమ్మకత తెలుసుకోవడానికి దీనివల్ల వీలవుతుందని అన్నారు అన్నారు.

విన్న ఉభయ ప్రధానులమధ్య దాదాపు 3 గంటలపాటు సుదీర్ఘ చర్చలు జరిగాయి.

చివరి 30 నిమిషాలు చర్చలు సంభాషణలు ఎవరూ లేక దా చర్చలుజరిగాయి.

వియత్నాం విషయంలో ఏదో ఒక పక్షాన్ని హత్తుకుని మరో పక్షాన్ని బహిరంగంగా ఖండించవలసిన అవసరంలేదని యిరువురూ అంగీకరించారు.

వియత్నాంలో నుండు పోరాటం ముగిసి, ఇయట్ కక్షుల జోక్యం లేకుండా వియత్నాం ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొనేందుకు అవకాశం కల్పించడానికి తీవ్ర ప్రయత్నం చేయాలని ఇరు దేశాల ప్రధానులు భావించారు.

అమెరికా పై అని విషయంలో కెనడాకున్న ఆవగాహనతోనూ పై అభిప్రాయంలో భారత దేశానికున్న అవగాహనను జోడించి, వియత్నాం సమస్యతో సంబంధమున్న వివిధ దేశాలు ఏమి కోరుతున్నామో తరిలించారు.

కిచ్ సహాయ విషయంలో భారతదేశం ఎంత సహనంతో వ్యవహరించుతున్నదీ శాస్త్రి వివరించారు. విల్సన్ ప్రతిపాదనలు భారత దేశం ఆమోదించినా, పాక్ ఆమోదించని సంగతిని పియర్సన్ దృష్టికి తెచ్చారు.

కెనడా - భారతదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని గురించి కూడా ఉభయప్రధానులు చర్చించారు.

కెనడా ప్రతినిధి ప్రకటన

కామన్వెల్త్ ప్రధానుల సభకు, ఆర్థిక సహాయసభకు ముందు శాస్త్రి-పియర్సన్‌ల సమావేశం జరగడం యాదృచ్ఛికమేనని కెనడా అధికార ప్రతినిధి విన్న ప్రకటించారు. ఏమయినా ఉభయ ప్రధానులమధ్య జరిగే చర్చలకు ప్రాముఖ్యత గలదని అన్నారు.

ఇరుగుదేశాలకు సహాయం చేయటం, ప్రపంచ వాణిజ్యసహాయసభ నిధారణలు. యీ సందర్భంలో చర్చకు వచ్చాయన్నారు.

వియత్నాం పరిస్థితి గురించి, మొత్తం ఆగ్నేయాసియా పరిస్థితి గురించికూడా చర్చలుజరిగాయని. వియత్నాం విషయంలో కెనడా - భారత దేశాలమధ్య విభేదాలు లేవని అన్నారు.

చైనా 1964 సంవత్సరాలనుండి బళాయిదు చెల్లించనందుకు, బ్రిటన్, రష్యా, ఫ్రాన్సులు బకాయిలు చెల్లించనందున ఇటీవలనాలో అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న సంగతి ప్రస్తావనకు వచ్చిందన్నారు.

భారత ప్రతినిధి ప్రకటన

ఉత్తర వియత్నాంపై విమానదాడి దీర్ఘకాలం కొనసాగినే సంప్రదింపులు ప్రారంభం కావటం కష్టమని ఉభయ ప్రధానులు అంగీకరించారని భారత ప్రతినిధి తెలిపారు.

వియత్నాం సమస్యలో భారత ప్రధాని తమ వైఖరిని భారత దేశంలోనే స్పష్టంగా చెప్పారన్నారు.

వియత్నాం ప్రస్తుత పరిస్థితికి, ఇనీతా

(మిగతా 7 వ కాలంలో)

వ్యవసాయకార్మికుల హక్కులకై బీహార్‌లో రాష్ట్రవ్యాపిత ఆందోళన

పాట్నా, జూన్ 12

వ్యవసాయ కార్మికుల కనీస వేతనపునః పరిశీలనకు, ప్రస్తుతం ఉన్న కనీస వేతన చట్టాన్ని అమలు జరిపించుకొనుటకు, వ్యవసాయకార్మికుల చట్టు యింకా అమలు జరుగుతున్న దానిని వ్యవస్థ అవశేషాలు విముక్తిని రాష్ట్రవ్యాపిత ఆందోళనోద్యమం కొనసాగించాలని బీహారు వ్యవసాయ కార్మికుల చతుర్థ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మే 21-23 తేదీల మధ్య హాజీపుర్‌లో, జమాలపూర్‌లో జరిగిన రాష్ట్ర వ్యవసాయ కార్మిక దశమ మహాసభలు జరిగాయి. ఆ సభ అధ్యక్షులు శ్రీ ఖదారీమిశ్రా మహాసభలకు కూడా అధ్యక్షత వహించారు.

ఈ మహాసభకు అఖిలభారత రైతు మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎ. అహమ్మద్, బీహార్ ప్రేడ్ యూనియన్‌కౌన్సిల్ అధ్యక్షులు దశరథ్ మిశ్రాలు కూడా హాజరయారు.

గత సంవత్సరంలో జరిగిన పోరాటాల్లో వ్యవసాయ కార్మికులు సాధించిన విజయాలను గురించి వివరాలు యిస్తూ సంఘ నిర్మాణ పరిస్థితిపైన దీపాలు వ్యవసాయ కార్మికుల భారతీయ కార్యదర్శి శ్రీ కార్యానందశర్మ తన వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు.

సంఘ నిర్మాణం అంత ఎక్కువ పటిష్టమంతంగా లేకపోయినప్పటికీ, రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల్లో, ముఖ్యంగా భాగల్పుర్, మాంఘీర్, గయ జిల్లాల్లో గణనీయమైన పోరాటాలు నడపగలిగింది అని ఆయన చెప్పారు.

సుమారు పదిగ్రామాల్లో, కనీసవేతనం కొరకు, యితర సౌకర్యాలకొరకు ఒక రోజు సమ్మె చేయించామనీ, అది విజయవంతమయినదనికూడా ఆయన చెప్పారు. సమ్మె వలితాలు, సమ్మె జరిగిన ప్రాంతాలకే పరిమితమనికూడా ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంఘం నిర్మించి, సరిచేసిన పద్ధతుల్లో నాయకత్వంతో వారిని నడిపించినట్లయితే. మొత్తం రాష్ట్రంలోనే వారి కోర్కెలు అమలు జరిపించుకోగలరని హుడాయింతవరకు జరిగిన పోరాటాలు తెలియజేస్తున్నాయని ఆయన చెప్పారు.

మహాసభ వ్యవసాయ కార్మికుల కోర్కెల పత్రాలను రూపొందించింది.

ఆ ప్రణాళికలోని కోర్కెలు:

కనీస వేతనాన్ని పునఃపరిశీలించాలి: కనీస వేతనచట్టాన్ని అమలుజరపాలి: బలవంతపు బానిసత్వాన్ని రద్దుచేయాలి: పాతఅప్పులను రద్దుచేయాలి: అప్పుల ప్రాతిపదికపై ఏర్పడిన వెట్టిచాకిరి యిస్తాయి: కేంద్రచట్టం సంపాదించాలి: వ్యవసాయ కార్మికులకు నివాస స్థలాలు యివ్వాలి: వ్యవసాయ కార్మికులకు నిర్మాణ కార్యక్రమంలోపాటు ప్రజా పోరాటాలనుకూడా తోడింపవలసిన అవసరంవుందని శ్రీ సర్ దేశాయి చెప్పారు.

ఉత్తర ప్రదేశ్ కిసాన్‌సభ అధ్యక్షులుగా సర్దూపాండే, ప్రధాన కార్యదర్శిగా దుర్గాప్రసాద్ యాదవ్‌లు తిరిగి ఎన్నుకోబడ్డారు. సంయుక్త కార్యదర్శులుగా గురుప్రసాద్, దర్శదేవ్ లాల్‌లను ఎన్నుకున్నారు.

రాష్ట్రంలో కిసాన్ సభ సభ్యత్వం లక్ష చేర్చాలనీ, కిసాన్‌సభ కార్యక్రమ నిర్వహణకు రు. 25000/-లు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలనీ, కిసాన్ యువకుల్నికూడా ఒక నిర్మాణంలోకి తీసుకురావాలని సభ నిర్ణయించింది.

వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణం నిమిత్తం, బిహార్ సమావేశ కర్తగా ఒక కమిటీని రూపొందించుటకు కూడా మహాసభ నిర్ణయించింది.

ఏడు వేలమంది హాజరైన బహిరంగ సభలో జి. ఎ. అహమ్మద్, లేజసింగ్ స్వతంత్ర, సర్దూపాండే, దుర్గాప్రసాద్ యాదవ్, విజయపాల్ సింగ్, సర్దార్‌సింగ్, జార్జ్‌ఫర్నాండెస్ ప్రభృతులు ఉపన్యసించారు.

'నాయకత్వాన్ని తొలగించడం ప్రదేశ్ కాంగ్రెసును రద్దుపరచడమే'

శ్రీ కామరాజ్ స్పష్టీకరణ

తిరువనేశ్వర్, జూన్ 12

ఒరిస్సా కాంగ్రెసు వర్తుల నాయకత్వాన్ని తొలగించాలనే తెలుగుదేశం కాంగ్రెసువారి కోరికను తాను అంగీకరించలేనని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడెక్కడ తెలియ జేశారు.

"ఒరిస్సా కాంగ్రెసు నాయకత్వాన్ని నేను ఎలా మార్చగలను." అని తిరిగి ప్రశ్నించారు. ఒకప్రశ్నకు సమాధానంగా శ్రీ కామరాజ్ ఒరిస్సాలో ఒక వారం పర్యటించి తిరిగి న్యూఢిల్లీ వెళుతున్నారు.

'తెలుగుదేశం కాంగ్రెసువారికోర్కెప్రకారం నాయకత్వాన్ని మార్చడమంటే, ప్రదేశ్ కాంగ్రెసును రద్దుచేయడం" అన్నారు శ్రీ కామరాజ్.

హిందుస్థాన్ మెషిన్ టూల్స్ కార్మికుల సమ్మె నిలుపుదల

బెంగుళూరు, జూన్ 13

హిందుస్థాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీలోని సుమారు మూడు వేలమంది కార్మికులు మూడు రోజుల పని నిలుపుదలసమ్మె గత రాత్రి ముగిసింది. ఫ్యాక్టరీఅధివారం పెంపు రోజుగాన, కార్మికులు రేపటినుంచి మామూలుగా ఫ్యాక్టరీలో పనికి వెడతారు.

ఈ రోజు ఉదయం ఒడంబడికలోని వరసులు పత్రికలకు అధికారయుతంగా విడుదల చేయబడినవి.

లేదు కమిషనరు చేసిన ప్రయత్నాల ఫలితంగా గత రాత్రి నుండి ఫ్యాక్టరీ లాకౌటును ఉపసంహరించుటకు మేనేజిమెంటు అంగీకరించింది

హిందుస్థాన్ మిషన్ టూల్స్ ఫ్యాక్టరీ షాపు ఉద్యోగి కార్మికసంఘ అధ్యక్షుని నిందించిన విషయంలో ఫ్యాక్టరీ మేనేజిమెంటు వివరణ జరుపుటకు అంగీకరించింది.

ఒక కార్మికుని నిస్సెందుచేస్తూ జారీచేసిన ఉత్తరువును రద్దు చేయస్తామనీ, ఎవరినట్లా కక్షతోకూడిన దర్యాప్తు తీసుకోబోమనీ కూడా మేనేజిమెంటు అంగీకరించింది.

లాకౌట్ రోజులను నంజుండించిన వేతనాల విషయంలోను 1964-65 సంవత్సరానికి ఇవ్వవలసిన పారితోషికం విషయంలోనూ లేదు కమిషనరు నిర్ణయానికి బద్ధులమై వుంటామని తెలియజేశారు అంగీకరించారు.

భారతదేశంలో ఉక్కుఉత్పత్తిని పెంచే విషయమై శ్రీ సంజీవరెడ్డి బ్రిటన్ అధికార్లతో రోమ్, పారిశ్రామికాధికారులతోనూ చర్చలు జరిపారు.

పెలికమ్యూనికేషన్లు

(1 వ పేజీ తరువాయి)

ఈ ఆ సమస్యతో ఉద్యోగులు సరఫరవుతున్నారు. అని ఆయన వివరించారు.

ఇంకా ఇలా అన్నారు:

పెలికమ్యూనికేషన్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నది. దేశమంతటా అత్యంత ఆధునికమైన పద్ధతులో కోయాక్సియల్ కేబుల్స్ పద్ధతి ప్రదేశ్ వస్తేబందుకు సరఫరా చేయబడుతున్నవి. అన్ని కోయాక్సియల్‌ద్వారా 960 చానల్స్ యివ్వవచ్చు. అంటే 960 మంది వినియోగదారులు ఒకేకాలంలో టెలిఫోన్‌ను వినియోగించుకోగలుగుతారు. ఈ పథకంలో మన రాష్ట్రం ఈనే ఎక్కడా కానరాదు.

ట్రాన్సిట్ సిస్టం అనే మరో అత్యంత ఆధునికమైన పద్ధతి వుంది. అది చాలా చౌక, సులభంగూడా. అయినా మనరాష్ట్రం దానికి నోచుకోలేదు. దేశంలోని అనేక పెద్ద నగరాలకు టెలిఫోన్లిస్తూ సౌకర్యం యేర్పాటు చేయబడుతున్నది. సికింద్రాబాద్, బొంబాయి నగరాల మధ్య మాత్రమే ఆ ఏర్పాటు చేయబడింది. అని ఆయన అన్నారు.

పని పరిస్థితులు

మన రాష్ట్రంలోని అనేక ముఖ్య కేంద్రాలలో తంతి తపాలా, టెలిఫోన్ కార్యాలయాలకు స్వంత భవనాలు లేవు ఉన్నా వాటిలో కూడా కనీసవసతులు పైకం లేనివి అనేకం. ఉద్యోగులకు సరైన, తగినంత గృహ వసతి కల్పించడంలేదు. సరయిన ఎనిమిదు గంటల పనిదినం లేకపోతే. వారి కనీస అవసరాలు తీరకపోతే వారు సమర్థతతో పనిచేయగలరని అనిపించలేదు. మాన్యువల్ పద్ధతిని ఎత్తివేసి ఆటోమాటిక్ టెలిఫోన్ పద్ధతి అమల్లోకి రావాలని యీ రంగంలో ఆంధ్రప్రదేశ్ పెనుకబాటుతనాన్ని బాధాకరంగా వుందని అన్నారు. పెలెక్స్, కోయాక్సియల్‌వంటి అధునిక టెలి కమ్యూనికేషన్ విషయంలో ఆంధ్రదేశానికి తీరని అన్యాయం జరుగుతున్న దన్నారు. సర్వీసు నైపుణ్యం పెరగాలంటే గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా, అధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం అవసరం అన్నారు.

ప్రజలతో నిత్య సంబంధాలు కలిగివుండే టెలి కమ్యూనికేషన్ ఉద్యోగులు ప్రజలతో, వినియోగదారులతో చాలా మర్యాదగా ప్రవర్తిస్తూ, తమ సాధక బాధకాలవల్ల వారి సహకార సానుభూతులను సంపాదించాలని శ్రీ పిల్లలమర్రి వారికి హితవుచెప్పారు.

స్థానిక కార్మిక నాయకులు ప్రముఖ న్యాయవాది శ్రీ కె. టి. షి నుబ్బారాయుడుగారు మాట్లాడుతూ టెలికమ్యూనికేషన్స్ కి పుణ్యం పెరగడానికి తగినంత స్థావరైన పరికరాలు, ఆ సర్వీసులను నిర్వహించే శాఖలోని క్రింది ఉద్యోగుల మధ్యా పై వారి మధ్యా సత్సంబంధాలు అవసరమని వివరించారు.

ఆనాడు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ యీ సర్వీసు నిర్వహణ, అదోమాటిక్ పద్ధతి తమకు అనిపిస్తే హైదరాబాద్ లాంటిచోట గూడా అన్నట్లుగానే వుందని విమర్శించారు. ప్రజా ప్రతినిధులైన తమలాంటివారు దీ విని గురించి ఫిర్యాదులు చేస్తే పై ఉద్యోగులు తమ బాధ్యత తప్పించుకొని, క్రింది వారిపై నెట్టివేస్తూ వారిపై చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు వ్యవస్థ మొత్తాన్ని సరిదిద్దే బాధ్యత పై అధికారులే వహించాలనీ, క్రింది ఉద్యోగులు ప్రజలవల్ల నష్టంతో ప్రవర్తిస్తూ తమకోర్కెల వల్ల వారి పాలుబాధి సంపాదించుకోవాలని ఆయన హితవు చెప్పారు.

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ స్వామినాథన్ ప్రసంగిస్తూ త్వరలోనే గుంటూరు - విజయవాడల్లో మరికొన్ని పెద్దఎక్స్ఛేంజీలలోనూ ఆటోమేటిక్ పద్ధతి ప్రవేశ పెట్టడం జరుగుతుందని చెప్పారు. సరాసరి ఉద్యోగులం నూదనలను స్వీకరించే బందుకు తగుయేర్పాటు గూడా తాము చేయబోతున్నట్లు ఆయన చెప్పారు.

ఐందరు టెలిఫోన్ వినియోగదారులు సంఘం అధ్యక్షులు శ్రీ నరసింహమూర్తిగారు వివిధ జిల్లాలనుండి వచ్చిన ఉద్యోగుల ప్రతినిధులు పరికొందరు గోష్ఠిలో ప్రసంగించారు.

ఉరిరేగింపు బహిరంగసభ

సాయంత్రం మహాసభకు హాజరైన సుమారు 250 మంది ప్రతినిధులు పాలక కార్మిక సంఘాలవారూ కలిసి మొత్తం 500 మంది పురవీధుల్లో ఉరేగింపు జరిపారు. దరం పెరుగుదలను అరికట్టాలని, త్రైపాక్షిక ద్వైపక్ష ఒప్పందాలను అమలు జరపాలనీ, తంతితపాలా ఉద్యోగుల ఆర్థిక సమస్యా పరిష్కారం అంటూ నినాదాలిచ్చారు.

ఆనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ యస్. వి. యల్. నరసింహం అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్ ప్రతినిధులకు యూనియన్ వాయకులకూ స్వాగతం చెప్పారు. ఆయన తమ ప్రసంగంలో టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థ పరిస్థితిని, ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ సభను ప్రారంభించారు.

జాతీయ ప్రతినిధి నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తంతి తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ ఓంప్రకాశ్‌గుప్తా, సి. చంద్రశేఖర్, యస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్ ప్రతినిధులుగా యూనియన్ వాయకులూ స్వాగతం చెప్పారు.

ఆయన తమ ప్రసంగంలో టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థ పరిస్థితిని, ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ సభను ప్రారంభించారు.

జాతీయ ప్రతినిధి వెంకటేశ్వర్లు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తంతి తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ ఓంప్రకాశ్‌గుప్తా, సి. చంద్రశేఖర్, యస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్ ప్రతినిధులుగా యూనియన్ వాయకులూ స్వాగతం చెప్పారు. ఆయన తమ ప్రసంగంలో టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థ పరిస్థితిని, ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు.

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ సభను ప్రారంభించారు.

ఆనంతరం ప్రతినిధులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తంతి తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ ఓంప్రకాశ్‌గుప్తా, సి. చంద్రశేఖర్, యస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్ ప్రతినిధులుగా యూనియన్ వాయకులూ స్వాగతం చెప్పారు. ఆయన తమ ప్రసంగంలో టెలికమ్యూనికేషన్

నూతనోత్తేజం పొందుతూన్న యువజనోద్యమం

విజయవాడ, జూన్ 12

ఆంధ్రప్రదేశ్‌లో యువజనోద్యమం కొత్త చిగుళ్లు తొడుగుతున్నదనడానికి నాల్గవ ప్రదేశ్ యువజన మహాసభలో నేడు వివిధ జిల్లాల నాయకులు సమర్పించిన నివేదికలనుబట్టి స్పష్టమవుతున్నది.

ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో యువజనోద్యమం ఉరకలు పెడుతూ పురోగమిస్తున్నదని నల్లగొండ, మెదక్, హైద్రాబాద్ నగరాలలో గత నాలుగు నెలలలో జరిగిన కృషినిబట్టి గ్రహించవచ్చు.

రాష్ట్రంలోని వివిధజిల్లాలనుంచి సుమారు 500 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు. తెలంగాణా ప్రాంతంనుంచి ఈ మహాసభకు 100 మంది ప్రతినిధులు రావటం ప్రత్యేకంగా గమనార్హమైన విషయం.

మెదక్, నల్లగొండ జిల్లాల నాయకులు మహాసభకు నివేదిక సమర్పిస్తూ, గత నాలుగు నెలలలోను తమ జిల్లాలలో జరిగిన కృషిని పమీషించారు. యువజనోద్యమాభివృద్ధికి అవారాలకాలాలు కలవని అనుభవంలో తేలిందని పేర్కొన్నారు.

విద్యాధికులైన యువకులు యువజనోద్యమాన్ని అభివృద్ధి పర్చడానికి పట్టుదలతో కృషి చేస్తున్నారనడానికి విదర్భనంగా పట్టుదలైన అనేక మంది ఈ మహాసభలో పాల్గొనడాన్ని పేర్కొనవచ్చు.

ఆంధ్రప్రదేశ్ యువజన దత్తత మహాసభ రెండవ రోజు కార్యక్రమం నే రుదయం 9 గంటలకు ఉత్సాహ వాతావరణంలో ప్రారంభమయింది.

అజయఘోష్, ప్రొఫెసర్ భారద్వాజ్ తదితర ప్రముఖుల మృతికి సభ సంతాప తీర్మానం ప్రకటించింది.

'తార' పత్రిక సంపాదకులు శ్రీ కవులూరి వెంకటేశ్వరరావుగారు యువజనోద్యమాభివృద్ధిని కాంక్షిస్తూ సందేశాన్నిచ్చారు.

కార్యదర్శి నివేదికపై చర్చ

తర్వాత వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులు కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా యువజన నాయకులు టి. సూర్యారావు ప్రసంగిస్తూ, యువజనోద్యమ లక్ష్యాలను, కర్తవ్యాలను వివరిస్తూమాట్లాడారు.

కృష్ణాజిల్లా యువజననాయకులు శ్రీ కె.వాడేశ్వరరావు తమ జిల్లాలో యువజనోద్యమ పురోగతిని వివరిస్తూ గ్రామంలో యువతీ యువకులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను వివరించారు.

ఉత్తర నెల్లూరుజిల్లా ప్రతినిధివర్గంతరపున శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ తమ ప్రాంతాల్లో యువజన సంఘాలు, వైజ్ఞానిక దళాలు నిర్వహిస్తున్న పాత్రను వివరించారు.

వరంగల్ జిల్లానుండి వచ్చిన శ్రీవై. వెంకటప్పయ్య మాట్లాడుతూ, తమజిల్లాలో యువజనోద్యమం ఎంత త్వరితంగా గ్రామగ్రామాలకు వ్యాప్తి చెందుకున్నదీ వివరించి చెప్పారు.

మెదక్ జిల్లానుండి శ్రీ సురేంద్రరెడ్డి ప్రసంగిస్తూ, వెనుకబడి వున్నారని చెప్పబడే తమ ప్రాంతాలలో యువజనోద్యమం ఎంత వటిష్ఠవంతంగావుందో వివరించి, వివిధ జిల్లాల యువజనోద్యమాలకు చెందిన వివరాలను కార్యదర్శి నివేదికలో పొందుపరచడం అవసరమన్నారు.

తర్వాత దక్షిణ నెల్లూరు జిల్లా తరపున శ్రీ చంద్రమోహన్ ప్రసంగిస్తూ యువజనోద్యమానికి మంచి భవిష్యత్తు కన్పడుతున్నదని, ఈ మంచి పరిస్థితులను అవకాశంగా తీసుకొని కార్యకర్తలు పురోగమించాలని అన్నారు.

హైద్రాబాద్ ప్రదాన్యాస్య యువజన సంఘ కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి హైద్రాబాద్ నగరంలోమత, కుల, వైషమ్యాలనువ్యతిరేకంగా పోరాడుతూ యువజనోద్యమం పురోగమిస్తున్న తీరును వివరిస్తూ ప్రసంగించారు.

తర్వాత దక్షిణ నెల్లూరు జిల్లా కార్యదర్శి శ్రీ యస్. దళారావు ప్రసంగిస్తూ, ప్రజాసమస్యలను తనుకొని యువజనోద్యమం ముందడుగు వేయాలని కోరాడు.

గోదావరి రైలురోడ్డు బ్రిడ్జి సమస్యవంటి ప్రజాసమస్యలను తీసుకుంటే యువకులను పెద్ద ఎత్తున సమీకరించడానికి వీలుంటుందని తమ అనుభవాలను తెలియజేస్తూ తెల్పారు.

తర్వాత నల్గొండజిల్లా ప్రతినిధి శ్రీ టి. సత్యనారాయణ ప్రసంగిస్తూ, తమ జిల్లాలో యువజనోద్యమం గ్రామగ్రామాలలో ఏవిధంగా వ్యాప్తిచెందుతున్నదీ వివరించారు.

కార్యక్రమాన్ని తీసుకొన్న కొద్దినెలల్లోనే తాము ఏవిధంగా 3 వేల సభ్యత్వం చేర్చించగలిగారో వివరించారు.

కరీంనగర్ జిల్లా యువజనోద్యమానికి సంబంధించిన వివరాలనిస్తూ శ్రీ వెంగయ్య దళంలో పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా తరపున శ్రీ నల్లూరి వెంకటేశ్వరు మాట్లాడుతూ, తమజిల్లాలో యువజనోద్యమం ఎంత త్వరితంగా గ్రామగ్రామాలకు వ్యాప్తి చెందుకున్నదీ వివరించి చెప్పారు.

మెదక్ జిల్లానుండి శ్రీ సురేంద్రరెడ్డి ప్రసంగిస్తూ, వెనుకబడి వున్నారని చెప్పబడే తమ ప్రాంతాలలో యువజనోద్యమం ఎంత వటిష్ఠవంతంగావుందో వివరించి, వివిధ జిల్లాల యువజనోద్యమాలకు చెందిన వివరాలను కార్యదర్శి నివేదికలో పొందుపరచడం అవసరమన్నారు.

తర్వాత దక్షిణ నెల్లూరు జిల్లా తరపున శ్రీ చంద్రమోహన్ ప్రసంగిస్తూ యువజనోద్యమానికి మంచి భవిష్యత్తు కన్పడుతున్నదని, ఈ మంచి పరిస్థితులనుఅవకాశంగా తీసుకొని కార్యకర్తలు పురోగమించాలని అన్నారు.

హైద్రాబాద్ ప్రదాన్యాస్య యువజన సంఘ కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి హైద్రాబాద్ నగరంలోమత, కుల, వైషమ్యాలనువ్యతిరేకంగా పోరాడుతూ యువజనోద్యమం పురోగమిస్తున్న తీరును వివరిస్తూ ప్రసంగించారు.

తర్వాత విజయవాడ నుండి శ్రీ దంపాని వెంకటరత్నం యువజనోద్యమాన్ని కొండపల్లి నందువల్ల వల్లంలో ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ, అవసరాల్ని అధిగమించి ఉద్యమాన్ని పురోగమింపచేసేందుకు యువకులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈసారి యువజనసమాలలో శ్రీనగర అధికసంఖ్యలో ప్రతినిధులుగా చేరడం ప్రత్యేకత అని అన్నారు. మచ్చుగోదావరి జిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి హైద్రాబాద్ నగరంలోమత, కుల, వైషమ్యాలనువ్యతిరేకంగా పోరాడుతూ యువజనోద్యమం పురోగమిస్తున్న తీరును వివరిస్తూ ప్రసంగించారు.

తర్వాత విజయవాడ నుండి శ్రీ దంపాని వెంకటరత్నం యువజనోద్యమాన్ని కొండపల్లి నందువల్ల వల్లంలో ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ, అవసరాల్ని అధిగమించి ఉద్యమాన్ని పురోగమింపచేసేందుకు యువకులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈసారి యువజనసమాలలో శ్రీనగ అధికసంఖ్యలో ప్రతినిధులుగా చేరడం ప్రత్యేకత అని అన్నారు.

తర్వాత సమాఖ్య ప్రధాన కార్యదర్శి దర్శకు సమాధానం చెబుతూ, కొన్ని అనివార్య పరిస్థితుల్లో కార్యదర్శినివేదిక సమగ్రంగా రూపొందలేదని, కనుక కొత్త కార్యవర్గం సమగ్రమైన నివేదికను రూపొందించాలనే ప్రతిపాదన చేయగా సభ ఆమోదించింది.

కార్యదర్శి నివేదిక

హైద్రాబాద్ నగరంలో 61 వ సంవత్సరంలో మన మూడవ మహాసభ జరుపుకున్నాం. తిరిగి నాలుగు సంవత్సరాల అనంతరం నాలుగవ మహాసభను ఈ ఉత్సాహ పూరితమైన వాతావరణంలో విజయవాడ పట్టణంలో జరుపుకుంటున్నాం.

సోవియట్ దేశమైన చైనా మనదేశంపై దుర్మార్గమణ జరిపింది. దీనిని అవకాశంగా తీసుకొని ఇంటా బయటనున్న అభివృద్ధి నిరోధకశక్తులు, సామ్రాజ్యవాదులు మన అభివృద్ధి తప్పనీ, సామ్రాజ్యవాద కూటమితో మనదేశం సంబంధాలు తెగతెంపులు కొనాలని ఒత్తిడులు తెచ్చారు. దేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతల రక్షణ ప్రధాన కర్తవ్యంగా యువకులు ముందు కొచ్చింది.

ఒకవైపున చైనాతో మనకున్న తగాదా పరిష్కారం కాకుండానే రెండవవైపున సామ్రాజ్యవాదుల మద్దతుతో పాకిస్తాన్ మన దేశంపై దండయాత్రకు పూనుకున్నది. వీటికిక్కా దేశంలోని అభివృద్ధి నిరోధకశక్తులు భారతదేశ అఖండ విధానం పోవాలని ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం రద్దుకావాలని గగ్గోలు ప్రారంభించాయి.

ఇదే సందర్భంలో ప్రభుత్వం ప్రజలపై ఎనలేనిదైన పన్నుల భారాన్ని మోపింది. మూడో ప్రణాళిక ముగియవస్తున్నా నిరుద్యోగ సమస్య పరిష్కరించబడకపోగా, రోజు రోజుకూ పెరుగుతున్న జీవితావసర వస్తువుల ధరలు చుక్కలంటుతున్నాయి. ఆహార సమస్య ఆందోళనకరంగా తయారైంది.

ఆహారసమస్య తీవ్రమవుతుందనే ఆందోళనతప్ప నాగార్జున సాగర్‌ను కేంద్రం తీసుకొని త్వరగా పూర్తిచేయాలనేది లేదు. అప్పటి ఎకరాల బంజరు భూములను పేదలకు సక్రమంగా పంచిపెట్టి జరిపి సాగులోకి తెచ్చామన్న ఆలోచనలేదు. ఈ రకంగా అనేక సమస్యలు మన ముందున్నాయి.

దొంగ వర్తకం, దొంగవిల్వడి, సుంకరనం, అక్రమలాభాలు, జాతి మూలధనాన్ని పీల్చి వేస్తున్నాయి. లంచగొండితనం, అవినీతి అక్రమార్జన దేశంలో విశృంఖలంగా కాంచించుకున్నాయి. జాతీయ జీవితం కలుషితమవుతుంది.

ఈ అవ్యవస్థను ఎదుర్కొని దేశాన్ని సర్వతోముఖాభివృద్ధివైపు, జాతీయ పునరుజ్జీవనంవైపు, నవసమాజ నిర్మాణంవైపు నడిపించవలసిన కర్తవ్యం నేటి యువకులమీద ఉంది.

1960లో గుంటూరులో జరిగిన ద్వితీయ ప్రదేశ్ యువజన మహాసభ నిర్ణయానుసారం 1960 ఆగస్టు నుండి యువజన పత్రికను ప్రారంభించాము.

ఉద్యమ వార్తలతోబాటు, యువ రచయితలనూ, యువ కళాకారులనూ ప్రోత్సహించడం, తద్వారా మన సంఘ కార్యకలాపాలను ఆయా రంగాలకు కూడా విస్తరింపచేయాలనేది పత్రిక లక్ష్యం. యువకులలో దేశభక్తి, ఐక్యత, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందింపచేయాలనేది కూడా పత్రిక ధ్యేయం.

ఎంతకృషి చేసినప్పటికీ అరికి ఇప్పుడు మూలంగా పత్రికకు దాల్మాపిషాలు తీరనేలేదు.

ఉద్యమ నడవడిక అది తీసుకునే విధానాలపైనేకాక, ప్రధానంగా ఆ సంస్థయొక్క నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది. కేంద్రంలో ఉండి పూర్తికాలాన్ని వినియోగించి పనిచేసే నాయకత్వంలేక మనకు లేకపోయింది. ఒక్కడుమాత్రమే పూర్తికాలాన్ని వినియోగించేవాడున్నాడు. దీని మూలంగా రాష్ట్ర కేంద్రం వివిధ జిల్లా సంఘాలకు పూర్తిగా రోడ్డుబడగాని, మొత్తం రాష్ట్ర ఉద్యమాన్ని సమన్వయం చేయడంలోగాని దారావు విపలమయింది.

ఈ బలహీనతలను అధిగమించిన నాడే మన సంఘం పటిష్ఠవంతమైన యువజనోద్యమాన్ని నిర్మించగలదు. దీనికిగాను ప్రాథమికంగా రాష్ట్ర కేంద్రానికి ముగ్గురుపూర్తికాలాన్ని వినియోగించే దాయ్యడు, జిల్లాకు కనీసం ఒక రైనా మనకు అవసరం.

ఐక్య యువజనోద్యమం ఆశయంగా ఉన్నదున సంఘంలోనే కొంతమంది మిత్రులు, మన సంఘాన్ని చీల్చి పోటీసంఘాన్ని ఏర్పరచారు. మన ఉద్యమం రాను రానికలల్లా కొంత దెబ్బతిన్నది.

మన ఉద్యమ నిర్వహణలో ప్రజా సమస్యలు తీసుకొని మనం పనిచేస్తే నిరాటంకంగా పురోగమాన్ని ముందుకు తీసుకు పోగలమనే పాఠం మనకొద్ది అనుభవంలోనే స్పష్టమైంది.

ఈ విషయంలో గోదావరిపై రైలురోడ్డు వంతెన నిర్మాణానికి ఆందోళనచేసి సాధించగలిగాం. మచ్చుగోదావరి జిల్లా యువజన సంఘం, దొంగతనంగా రవాణా అవుతున్న ఆహార ధాన్యాలనువట్టించి ప్రజలకు అందించిన గుంటూరు యువజన సంఘాలు మన ఉద్యమానికి తమకు అవసరంగా నిలుస్తాయి.

కనుక గోదావరిపై బ్యారేజీ నిర్మాణం విషయంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, నాగార్జున సాగర్‌ను కేంద్ర పాతిపదగా తీసుకొనేందుకు ఆందోళన, ఆహార సమస్యా పరిష్కారానికి, నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ఆందోళనలాంటి కార్యక్రమాలపై కేంద్రీకరించాలి. దుర్మత తత్వాలను వ్యతిరేకంగా నిరంతరం ఆందోళన చేయాలి.

నేటి సాయంత్రం నాడ్గాంధులకు ప్రాధాన్యమైన ప్రతినిధుల సమావేశంలో సారధ్యసమం తరపున శ్రీ కొల్లి నాగేశ్వరరావు నిబంధనావళికి సవరణలను ప్రతిపాదించాడు.

శ్రీ రామానాలు

అమెరికా ఆయుధ సహాయంతో భారత సరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ దాడులు జరపటాన్ని ఖండిస్తూ, ఆంగ్లో-అమెరికన్ వాణిజ్యాలపై ఆధారపడటం మానివేసి, దేశీ స్వంత రక్షణ విధానాన్ని భారతదేశం అనుసరించాలని, సోవియట్ రష్యా మిత్రదేశాలు నిస్వార్థదృష్టితో వాణిజ్యాలు చేస్తున్న అపరిమిత ఆయుధాలనుస్వీకరించాలని, పాకిస్థాన్ దుర్మార్గమణ దర్యలను సోషలిస్టు దేశమైన చైనా ఖండించడానికి ఐరిపక్ష మహాసభ ఆందోళన వ్యక్తం చేస్తూ తీర్మానించింది.

తర్వాత రాష్ట్రకార్యవర్గం నిరుద్యోగ సమస్యపైన, ఆహార సమస్యపైన, ప్రాంతీయ అసమానతలపైన ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాలను కొద్ది సవరణలతో పరిశీలించింది.

అమెరికా సామ్రాజ్యవాద దుర్మార్గమణను వ్యతిరేకించి దక్షిణ వియత్నాం ప్రజానీకం జరిపే విముక్తికై సాగిస్తున్న పోరాటాన్ని బలపరుస్తూ, ఉత్తర వియత్నామ్ పై అమెరికా సామ్రాజ్యవాదుల బాంబుదాడి చేయటాన్ని ఖండిస్తూ, భారత ప్రభుత్వం అమెరికా దుర్మార్గమణవర్యలను నిర్వంద్యంగా ఖండించాలని తీర్మానం చేస్తూ సహోదర తీర్మానించింది.

తర్వాతపరిస్థితులపై చర్చ జరుగుతూ

రేడియో

మంగళవారం, జూన్ 15
శక 1887 ★ జ్యేష్ఠ 25

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-31 సుప్రభాతం - ప్రసార వివరాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: తరంగాలు: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 దేవరంగం; 7-30 హిందీ అమ్మాయ్ బాబ్: 8-00 అం. వా: 8-15 ప్రాంతీయ: 8-30 వీణ: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైదా. రిలే: 1-00 పరిశీలనాలు: 1-30 గానమధుర: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్తుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్తులకు: 7-30 విద్యాసంగీతం: 7-45 హైదా. రిలే: 8-00 ఉభయ కుశలోపరి: 8-15 లలిత సంగీతం: 8-30 ఆంగ్లమున: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 శ్రీ. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

499.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: రిలే: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 పంక్తిరంగం - భక్తిపాటలు: 7-30 ఎమ్. సీతారామాంజనేయులు: 7-45 ముద్దపంగీత్: 8-00 అం. వా: 8-15 ఎ. వలే: 8-30 ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 ఎ. రిలే: 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగంధసంగీత్: 2-10 ఉ. వా: 2-20 పవై గంధర్వ: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హైదా. ఎ.వలె: 7-0 తె. వా: 7-15 హైదా.ఎ.వలె: 7-45 రేడియో వార్తావాహిని: 8-00 మీరు కోరిన పాటలు: 8-30 ఎ. రిలే: 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 వీణ: 10-00 అయిల్: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

266.5 మీ (1130 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

[illegible] 38.42 మీ (3555 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదా. ఎ వలె: 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హైదా. ఎ. వలె: 2.01 తె. అర్. ప్రేమ. తె. అర్. గోదావరి: 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సాయంత్రం: 6-00 హైదా. ఎ.వలె: 6-20 గ్రామస్తుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్తులకు: 7-30 జానపద గేయాలు: 7-45 హైదా. ఎ. వలె: 8-55 హైదా. ఎ. వలె: 9-15 ఏకాపాత్రరంగిణి: 9-30 హైదా. ఎ. వలె: 10-00 తె. అర్. ప్రేమ. తె. అర్. గోదావరి: 10-30 హైదా. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)
(60.98 మీ (4920 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతపంజరి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 కార్మికుల కార్యక్రమం: 12.30 ప్రసార సమాప్తి.

1-00 జానపద్ గేయాలు: 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మద్రాస్ ఎ. వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం): 6-30 కార్యక్రమవివరణ: (తమిళం): 6.35 చిన్నమహూర్ ఎం. దొరస్వామ్యాయ్యం: 7-00 తె. వా: 7-15 గోటువాద్యం. పదుమిదన్: 7-30 తమిళనాటక: 7-45 తిరుచ్చివలె: 8.35 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 అంగ్ల మున: 9-45 సంగీతం: 10-00 అం. వా: 10-05 వాతావరణ సూచన - జనగణమన.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ, ఆంధ్ర శిల్ప కళాశిక్షణ శిబిరము 20 వ వార్షికోత్సవం రేపటి తేదీనాడు సాయంత్రం 5 గంటలకు స్థానికులో 1965 జూన్ 15 వ తేదీన జరుగుతుంది.

పాక్ దురాక్రమణపై కెనడా పత్రికలో ఎడ్వర్టైజ్ మెంటు

అట్టావా, జూన్ 11

పాకిస్తాన్ కచ్ సరిహద్దుపై జరిపిన దురాక్రమణ విషయాలను కెనడాలోని భారత రాయబార కార్యాలయం 'అట్టావా సిటిజన్' పత్రికలో అడ్వర్టైజ్ మెంటుగా ప్రచురించింది.

ఈ అడ్వర్టైజ్ మెంటు ఇలా మొదలవుతుంది. పెద్దపట్టున బ్రిగేడ్ స్థాయిలో కచ్ సరిహద్దుపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణ అనే శీర్షికతో ఈ అడ్వర్టైజ్ మెంటు వుంది.

పాకిస్తాన్, పనికట్టుకుని నిరంతరంగా ఇబ్బందిపెడుతున్న దుష్ట దర్యాల కొనసాగింపే ఇటీవల కచ్ పటన అని అందులో తెలిపింది.

ఈ ప్రకటన "పూర్తిగా దురదృష్టకరమయినది"ని పాకిస్తాన్ హైకమిషనర్ ప్రకటనని వ్యాఖ్యానించాడు. ఇది కేవలం ప్రచారం కోసం చేసిన పని అన్నాడు.

భారత - పాకిస్తాన్ దేశాలు రెండింటికీ కెనడా మిత్ర దేశం. కాస్త జరుపుతున్న ఈ పర్యటనల్లో, రెండుఆసియా కామన్ వెల్త్ దేశాల మధ్య ఉద్రిక్తత తగ్గుతుందని ఆశించడం సహజం అన్నారు.

ఈ విషయాన్ని కెనడా విదేశాంగమంత్రి దృష్టికి తెస్తానని పాకిస్తాన్ హైకమిషనర్ అన్నారు.

"ఇది పూర్తిగా అత్యంతకరం. ఈ విషయాన్ని మా ప్రభుత్వానికి విదితిస్తాను" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ నాయకులకు సహాయ పడుతూ వుంటగా అటి దేశంలోని ఆ దేశ రాయబార కార్యాలయం అడ్వర్టైజ్ మెంటు ద్వారా ఇంకో దేశంపై విందు చేయటం మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించాడు.

శాస్త్రికి కెనడా పార్లమెంటు స్వాగతం

అట్టావా, జూన్ 11

భారత ప్రధాని శాస్త్రి నిన్న కెనడాకామన్స్ సభసందర్శించడానికి వచ్చినప్పుడుసభ్యులతను హృదయపూర్వకమైన వందనాలతో అభినందించారు. స్వదేశీయ నెహ్రూకు తగిన వారసుడని అన్నారు.

నెహ్రూ మొట్టమొదటిసారిగా కెనడా సందర్శించినప్పుడు కెనడా పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలోప్రసంగించాడు. కాని తర్వాత ఆ అవకాశాన్ని కెనడా మానుకున్నది.

శుక్రవారం సమావేశం ప్రారంభమయిన కొద్దిసేపట్లో ప్రధానిశాస్త్రి పీస్ టవర్ గ్యాలరీలో కనుపించారు. ప్రధాని శాస్త్రి "ప్రశాంత మనిషి" అంటూ అలర్ ప్రశంసించారు.

ప్రధాని శాస్త్రితోనాటు డిప్యూటీ స్పీకర్ యూనియన్ లాబర్స్ పి. పెనేట్ సభానాయకుడు జె. కాన్సర్లి వున్నారు.

ఆఫ్రికా-ఆసియాదేశాల మహాసభలో చైనా ప్రతినిధులకు చుక్కెదురు

బెల్గ్రేడ్, జూన్ 10

ఇటీవల పనాలోని వెన్నిబాలో జరిగిన ఆఫ్రికా - ఆసియాదేశాల సంప్రదాయ మహాసభలో చైనావారికి అవమానం ఎదురయిందని ఆ మహాసభలో పాల్గొన్న ఒక యుగోస్లావియా దౌత్యప్రతినిధి అన్నారు.

ఈరోజు యిక్కడ ప్రచురితమయిన ఒక వారపత్రిక 'కమ్యూనిస్టు'లో ఆ దౌత్యప్రతినిధి ఫ్రాంకోడాస్కోవిక్ తాను వ్రాసిన ఒక వ్యాసంలో పై విషయాన్ని తెలిపాడు.

ప్రతిపాదిత చైనా ప్రతినిధివర్గం "తన దుందుడుకు విధానాన్ని" మహాసభలో ప్రవేశపెట్టడానికి చాల తీవ్రంగా ప్రయత్నించిందనీ, కాని వారు అల్పసంఖ్యాకులు అవడం మూలాన వారి ప్రయత్నం కొనసాగలేకపోయిందనీ ఆయన వ్రాశాడు. అలీనవిధానాన్ని బలపరచడమూ, ఆఫ్రికా-ఆసియా దేశాల సంప్రదాయ ఉద్యమాన్ని దక్షిణ అమెరికా దేశాలకు విస్తృతపరచడమూ మహాసభ నిర్ణయించకోడం, చైనావారికి నష్టం కలిగించిందనీ ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నాడు. ఎందుచేతనంటే యిప్పటివరకూ చైనా వారు అట్టి మహాసభ ఉద్దేశాలకు పూర్తిగా వ్యతిరేకులు అని కూడా ఆయన తన వ్యాసంలో వ్రాశాడు.

మూడు సంవత్సరాల్లో బొంబాయి, మద్రాసు, కలకత్తాల్లో టెలివిజన్

తిరువనంతపురం, జూన్ 11

రాబోయే 3 సంవత్సరాల్లో బొంబాయి, మద్రాసు, కలకత్తాల్లో టెలివిజన్ స్థానాలను ఏర్పాటు జరుగుతాయని కేంద్ర డిప్యూటీ సమాచార, రేడియో శాఖామంత్రి శ్రీ సి. ఆర్. సుబ్రమణియన్ వెల్లడించారు.

దేశంలో సందాయిలకు, పాఠశాలలకు మరిన్ని టెలివిజన్లు అవసరాలని, తర్వాత అత్యధిక సంఖ్యాకులకు టెలివిజన్ అందుబాటులో వుండాలనీ, తదనంతరమే వ్యక్తులకు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందనీ కేంద్ర డిప్యూటీ మంత్రి వక్కలంచారిలో చెప్పాడు.

తిరువనంతపురం రేడియో కేంద్రంలో నూతన భాగపు కాలంలోనే వివిధ భారత కార్యక్రమం కిలో చేయబడుతుందని కూడా ఆయన చెప్పాడు.

★ క్రీడారంగం ★

అల్హాబాద్‌లో వాలీబాల్ (జూనియర్స్) జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు

వాలీబాల్ సమాఖ్య కార్యవర్గ నిర్ణయం

అల్హాబాద్, జూన్ 12

జాతీయ వాలీబాల్ (జూనియర్స్) ఛాంపియన్‌షిప్ పోటీలను సీతాకాలంలో అల్హాబాద్‌లో జరపాలని అఖిలభారత వాలీబాల్ ఫెడరేషన్ కార్యవర్గం నిర్ణయించింది.

ఫైనల్ పోటీలు అక్టోబరులోగానీ, నవంబరులోగానీ జరుగుతాయి.

1966 సెప్టెంబరు మాసంలో పోలెండ్‌లో జరిగే ప్రపంచవాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారతదేశపాల్గొనాలనివిషయాన్ని కార్యవర్గం నిర్ణయించింది.

సింహళ వాలీబాల్ జట్టులు గణిదుపుడు శ్రీలంజట్టు, దేశంలోని వివిధ కేంద్రాలలో జరిగే పోటీల్లో పాల్గొంటాయి.

రష్యాజట్టును ఈ వేసవిలో గాక ఆగస్టులో రావలసిందిగా కోరారని నిర్ణయించింది.

అఖిల భారత హాకీ పోటీలు

పంజాబ్ పోలీస్ జట్టు ఫైనల్స్‌కు చేరిక

లాహోర్, జూన్ 11

అబ్దుల్లాఖాన్ గోల్కండ ఆరియు జాతీయ పోటీలో వరుసగా పోలీసుజట్టు ఫైనల్సు చేరుకున్నది. హెచ్ ఎంట్రిక్స్ జట్టును పెనాల్టీ ఫైనల్స్‌లో వరుసగా జట్టు ఓడించింది.

బ్రిటిష్ పోటీల్లో కృష్ణన్ ఓటమి

బ్రిటిష్ ఇన్నర్ డబుల్స్ పోటీల్లో భారత ఆటగాడు రామనాథ్ కృష్ణన్, బ్రెజిల్ ఆటగాడు రామోస్‌ల తమ ప్రత్యర్థి అయిన అమెరికాజట్టును ఓడించడానికి తీవ్ర ప్రయత్నం చేసి విఫలులయ్యారు.

రామనాథ్ కృష్ణన్ విజృంభించి ఆడినా అతని సహచరుడు రామోస్ తన ప్రత్యర్థిని ఎదిరించడంలో సఫలమవటంతో ఈ ఓటమి సంభవించింది.

మొదటి రెండుసెట్లను కృష్ణన్‌జట్టు గెలుచుకున్నది. తర్వాత మూడు సెట్లను అమెరికా గెల్చుకున్నది.

సింగిల్ పోటీల్లో కూడా అమెరికా ఆటగాడు గెలిచాడు.

పురుషుల సింగిల్స్‌లో డెన్నిస్ రాయిట్జ్ ఎస్. మహిళల సింగిల్స్‌లో యస్. రిచి గెలుచుకొన్నారు.

ఇంగ్లండ్ నడక పోటీల్లో తిరిగి పాక్‌కు ప్రథమస్థానం

లండన్, జూన్ 12

టోకియో ఒలింపిక్ పోటీలో 50 కిలోమీటర్ల నడక సందర్భంలో రజత పతకం సాధించిన పాక్ నిహాల్, 32 కిలోమీటర్ల నడక పందెంలో బ్రిటన్‌కంటికి ప్రథమంగా మూడవసారి వచ్చాడు.

32 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 44 నిముషాల 3 సెకండ్లలో నిడవటం పూర్తి చేశారు.

బ్రిస్టల్ పోటీలో కృష్ణన్ ఫైనల్స్‌కు చేరిక

బ్రిస్టల్, జూన్ 11

ఇంగ్లండ్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత అటగాడు రామనాథ్ కృష్ణన్ నేడు ఫైనల్సు చేరుకున్నాడు.

శ్రీ కృష్ణన్, బ్రెజిల్ అటగాడు రామోస్‌తో కలిసి, మెక్సికో జట్టును 4-6, 6-4, 6-4 స్కోర్‌తో ఓడించి ఫైనల్సుకు చేరాడు.

జైదీప్ ఓటమి

వెకన్‌హోమ్ పోటీల్లో ఆస్ట్రేలియా ప్రముఖ ఆటగాడు ఫ్రెడ్ స్టోల్ పై పనివిజయం సాధించి సెమీఫైనల్స్‌కు చేరిన జైదీప్ ముఖర్జీ ఈ రోజు రీగ్రెట్టు (స్విట్జర్లాండ్) చేతిలో పోడవోయాడు.

కలకత్తా ఫుట్‌బాల్ పోటీలు

కలకత్తా, జూన్ 11

కలకత్తా సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీల్లో మహ్మడెన్ స్పోర్టింగ్ జట్టు, కాలిగట్ పై 2-0 గోల్సుతో గెలుపొందింది.

రస్సెల్ ప్రకటనపై భారత ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 11

కచ్ సమస్యపై పాకిస్తాన్‌వారు అందజేసిన తప్పుడు సమాచారాన్ని ఆధారం చేసుకొని బెర్ట్రాండ్ రస్సెల్ తన ప్రకటన చేసినట్లు స్పష్టమవుతున్నదని భారత ప్రభుత్వ ప్రతినిధి బెర్ట్రాండ్‌రస్సెల్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

"అలా కాకపోతే కచ్ ప్రాంతానికి భారతదేశం టాంకులు పంపినట్లు ఆయన అని వుండరు. ఆ రంగానికి అమెరికా తయారీ పాటన్ టాంకులను పంపినది పాకిస్తానేగాని భారతదేశం కాదన్న విషయాన్ని ఆయనకు తెలియజేయలేదన్నది స్పష్టం" అని ఈ అధికారి అన్నారు.

అబ్దుల్ గఫార్‌ఖాన్‌తో లోహియా భేటీ

న్యూఢిల్లీ, జూన్ 12

పక్తూనీస్థానులకు, భారత్‌తో సంబంధాలవల్ల న్యాయం జరుగుతుందని ఆయన ఒప్పుకోగల్గితే ఎరహ్ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ భారతదేశం వస్తుందే అవకాశాలు చాలా తక్కువ అని పోయిన్న నాయకుడు డా. రామమనోహర్ లోహియా ఇక్కడ చెప్పారు.

కాబూల్‌లో గఫార్‌ఖాన్‌తో నాలుగు రోజులు గడిపిన పిమ్మట డాక్టర్ లోహియా నేడిక్కడకు వచ్చారు.

గఫార్‌ఖాన్ ఆరోగ్యం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, "ఆయన పూర్తిగా ఆరోగ్యంగా వున్నారు. పెద్ద తనం, కాలిలో సరంనొప్పి మినహా మరేమీలేదు. ఆ వొప్పికి మాత్రం రోజూ చికిత్స అవసరం" అన్నాడు డా. లోహియా.

కాబూల్ అనుభవాల విశ్రాంతి అనంతరం గఫార్ ఖాన్, ఆఫ్‌గనిస్థాన్‌లోని కాందహార్‌లో వచ్చేరోజులు వర్యటించడానికి వెళ్ళాడు అని చెప్పాడు శ్రీ లోహియా.

సోవియట్‌యూనియన్, తూర్పు జర్మనీ, పోలెండుదేశాలు వర్యటించి వచ్చిన శ్రీ లోహియా, రెడ్‌షర్టునాయకుడు గఫార్‌ఖాన్‌ని భారతదేశం రావలసిందిగా ఆహ్వానించానని కూడా ఆయన చెప్పాడు.

అఫ్ఘన్ ప్రభుత్వం గఫార్‌ఖాన్‌కి ప్రభుత్వ అతిథిగౌరవం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పాడు.

గఫార్‌ఖాన్ 15 సంవత్సరాలపాటు పాకిస్తాన్ జైళ్ళలో వున్నాడు.

దేవరకొండ ఆర్. టి. సి. డిపో వార్షికోత్సవం

హైదరాబాద్, జూన్ 11

దేవరకొండ డిపో ఆర్. టి. సి. ఉద్యోగుల మహాసభ యీ నెల 7 న జరిగింది. ప్రాంతీయ పుపాధ్యక్షులు శ్రీ సి. ఎస్. అబ్రహాం సభకు అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి శ్రీ రామమోహనరావు యీ క్రింది విధంగా ఉపన్యసించారు:

ధరలు పెరిగిపోవడం మూలంగా కార్మికుల జీవితాలు దుర్భరంగా వున్నాయి. ప్రభుత్వం పెంచిన రు 8-10 ల అతికపరిమిత జీతాన్ని సమస్యకు పరిష్కారం పరిష్కరించలేకపోయింది. గత 15 సంవత్సరాలుగా యాజమాన్య ఉద్యోగులు అధిక ధరల అలవెన్సు పురుషులకు మంజూరు చేశారు. కార్మికులకు, ప్రభుత్వమూ నిర్ణయించిన రు. 8 ల పెంపుదలను ఒక వర్గానికే. అందువలన ఉద్యోగస్థులకు మాత్రమే. ఆర్. టి. సి. కార్మికులకు ప్రభుత్వం యిస్తున్న డి. ఎ. పెంపుదలను నిరాకరించారు. ఎస్. టి. సి. లకు యిచ్చిన కరువుభత్యం మాకుకూడా ఇవ్వాలి.

ఈ నెల ఆఖరి వారంలో ఉద్యోగుల వార్షికోత్సవంలో, కార్మికులకు, ప్రభుత్వం అవసరిస్తున్న అన్యాయమైన ఏకపక్ష విధానాన్ని వ్యతిరేకించటకు ఒక కార్యక్రమం రూపొందిస్తాం. అని చెప్పి, కార్మికులందరూ ఐక్యంగా సంఘబలాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

నెహ్రూ స్మారక నిధికి కార్మిక సంఘాల సంయుక్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 12

ఎవో ఒక సెంటు రోజున పనిచేసి ఉద్యోగాల్లోనుండి అదనపు మొత్తాన్ని నెహ్రూస్మారక నిధికి విరాళంగా ఇవ్వవలసిందిగా దేశంలోని అఖిల భారత కార్మిక సంఘాలన్నీ పిలుపిచ్చాయి.

కార్మికులు ఆవేశంగా పనిచేయటంద్వారా యజమానులుపొందే లాభాన్నికూడా నెహ్రూ స్మారకనిధి కిస్తారనే ఆశాభావాన్ని కార్మిక నాయకులు తమ ప్రకటనలో వ్యక్తంచేశారు.

ఈ విషయమై వెలువడిన సంయుక్త ప్రకటనపై ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే, ఐ. యన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. గాహసుబ్రహ్మణ్యం, హిందుజదూర్‌సభ అధ్యక్షులు శ్రీ దేవ్‌సన్, యు. టి. యు. సి. ప్రధాన యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు. యన్. రాయ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

ఆ ప్రకటన యింకా యిలా వుంది:

కి. శే. శ్రీ నెహ్రూపై కార్మికవర్గ సంక్షేమం పట్ల అనలేని శ్రద్ధాసక్తి వున్నాయి. కార్మిక సంక్షేమం కోసం అంతరంగా కృషి చేశారు. అటువంటి నాయకుని స్మృతి చిహ్నం నిర్మాణానికి కార్మికవర్గం ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాం"

కాజ యువజన సంఘం

కాజ, జూన్ 12

కృష్ణాజిల్లా, దివి తాలూకా కాజ గ్రామ యువజనసంఘం శ్రీ పడవల కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై యీ క్రింది వారితో నూతన కమిటీని ఎన్నుకొన్నారు: 40 మంది సభ్యులు సంఘంలో చేరారు. అధ్యక్షులు పమ్మలదర్ల పాండురంగారావు. కార్యదర్శి పడవల శ్రీకృష్ణ. బదులుగుదునికార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు.

మనదేశంలో మరొక అణుశక్తి కేంద్రం

నిర్మాణానికి కెనడా సుముఖత

అట్టావా, జూన్ 12

రాజస్థాన్‌లో నిర్మింపబడుతున్న 200 మెగావాట్ల అణు విద్యుత్కేంద్రంనుంచిదే మరొక అణువిద్యుత్కేంద్రాన్ని నిర్మించడానికి కెనడా ఆర్థిక సహాయం చేయవచ్చునని, కెనడా పారిశ్రామిక మంత్రి డాక్టర్ డ్రూరీ నేడిక్కడ చెప్పాడు.

ఎక్కడ ఒప్పందమైనా యింతవరకు సంతకాలు జరగనప్పటికీ, యీ రోజు యిక్కడ భారత - కెనడా దేశాల ముఖ్యులు జరిపిన సంప్రతింపుల్లో, అణు విద్యుత్కేంద్ర నిర్మాణంగురించి కూడా, ప్రాథమిక చర్చలు జరిగాయని డ్రూరీ వ్యక్తం చేశాడు.

భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆయన కార్యదర్శి శ్రీ ఝా కెనడా నాయకులతో జరిపిన చర్చలలో డ్రూరీ కూడా పాల్గొన్నాడు. చర్చల అనంతరం డ్రూరీ జరిపిన పత్రికాగోష్ఠిలో పై విషయం వ్యక్తం చేశాడు.

కెనడా వాణిజ్యమంత్రి మిచెల్‌సార్స్, భారత - కెనడా దేశాలమధ్య వాణిజ్యం గూర్చి చర్చించామనీ, ప్రత్యేకించి భారతదేశం నుండి కెనడాకు చేయగల ఎగుమతుల గురించి చర్చించామని ఆయన చెప్పాడు.

కెనడాలో భారత వాణిజ్యం సమతూకంలో లేదనీ, భారత వాణిజ్య పరుపులవల్ల మరింత అసమానతతో వ్యవహరించాలని కెనడా వాణిజ్యమంత్రిని శ్రీ శాస్త్రి కోరారు. ఈ సందర్భంలోనే భారతదేశం నుండి దిగుమతి ఎగుమతి గురించిన చర్చనూ తీసుకువచ్చారు. దానిపై షాపు పరుపులను అమితంగా మార్కెట్టులో ప్రవేశపెట్టే విధానానికి వ్యతిరేకంగా కెనడాలో వున్న రబ్బాన్ని గూర్చిన ప్రస్తక్తి తీసుకు వచ్చారు.

భారతదేశ ఆహార సమస్య కూడా సంప్రతింపుల్లో చర్చకు వచ్చింది. ప్రత్యేకించి పప్పుధాన్యాలు. భారతదేశానికి వ్యాపార పద్ధతిపై ఎగుమతి చేయడానికి అంగీకారం తెలిపినందుకు కూడా పొగుడుతెచ్చారు.

భారతదేశం కెనడాకు పారిశ్రామిక వస్తువులను ఎగుమతి చేయగల అవకాశం కలదనీ, ముఖ్యంగా గంధకం, ఎరువులు భారతదేశం దిగుమతి చేసుకోవాలని కోరుకోలేదనీ కెనడా ప్రతినిధులు చెప్పారు.

రవివ్యర్థులో అమరి పరదలోయే నార్లవ ప్రణాళికకు పంపబడిన ఆర్థిక సమస్యలపై చర్చించామనీ, అందుకు కెనడా చేయగల ఆర్థిక సహాయ విషయం కూడా తెలియచేశామనీ డిప్యూటీ ఆర్థికమంత్రి జేమ్స్‌బ్రైస్ చెప్పాడు.

కెనడా నాయకుల గౌరవార్థం, భారత ప్రధాని విందుచేశారు. తరువాత అట్టావాలోని భారతీయులు వివసించే పేటకలపున శ్రీ శాస్త్రి గౌరవార్థం విందుచేయబడింది.

శ్రీ శాస్త్రి, కెనడా పుంటున్న హోటల్లోనే, కెనడా మంత్రులతో, ఆర్థిక విషయాలపైన, వాణిజ్యం, దేశరక్షణకు కావలసిన ఉత్పత్తుల గురించి చర్చించారు.

కెనడా మంత్రులు వాల్టర్ గార్డన్, మిచెల్ షాట్సు, బ్రాడ్లెట్ డ్రూరీలతో ఆర్థిక విషయాలను గురించి మాత్రమే చర్చించాడు.

శ్రీ శాస్త్రి బసచేసిన కెనడా ప్రధానమంత్రి లెస్టర్ పియర్సన్ పై వికలదనాన్నీ తెలియచేశారు.

కెనడా పత్రికలూ, రేడియో శ్రీ శాస్త్రి పర్యటన కార్యక్రమానికి మంచి ప్రాముఖ్యత యిస్తున్నాయని పి. టి. ఐ. వార్తా సంస్థ ప్రత్యేక విలేకరి తెలియజేస్తున్నాడు.

శ్రీ శాస్త్రి రెండున్నర రోజులు అట్టావాలో గడిపినా ఆయనకు ప్రజలను కలుసుకోవడానికి అవకాశం లేకపోయింది.

శ్రీ శాస్త్రి యుద్ధ పై వికటం స్మృతిచిహ్నానికి పున్న పుష్పాంజలి సమర్పించే సమయంలో మాత్రం, భారత ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని ఒక పెద్ద విదేశ యాత్రికుల బృందం, అట్టావా ప్రజలూ కలుసుకుని తమ వాంఛ వెలిబుచ్చారు.

భారతదేశ సమస్యలపై అక్కడి పత్రికలు అనేక వ్యాసాలు ప్రచురించాయి. ఒక పత్రిక ప్రత్యేక సంచిక ప్రచురించింది. అందులో కచ్‌రాన్‌పై భారతదేశ వాదనను సమర్థిస్తూ ఒక ప్రత్యేక వ్యాసంకూడా ప్రచురించారు. కెనడాలో పాకిస్తాన్ హైకమిషనర్, ఆ వ్యాసం నట్ల వ్యతిరేకతను తెలియజేశాడు.

ప్రపంచ మార్కెట్లో వ్యవసాయ సరకుల ధరలు తగ్గుదల?

న్యూఢిల్లీ, జూన్ 12

1964 సంవత్సరంలో వ్యవసాయ సరకుల ధరలు క్రమంగా తగ్గుతున్నవని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఒక నివేదికలో తెలియజేసింది. ప్రపంచంలో ప్రధాన వ్యవసాయ పరకుల ఉత్పత్తి చాలా పుచురంగా ఉందనికూడా తెలియజేసింది. కాఫీ, మొక్కజొన్నలు, మాంసం, జనపనార, పత్తి మున్నగువాటి ఉత్పత్తి తగ్గింది.

దియ్యం, మానెడు, కొన్ని పదార్థాల ఉత్పత్తి సూచికి 3 పంతులు పెరిగినప్పటికి జనాభా పెరుగుదలతో పోల్చిచూపే అదేమంత లెక్కలోనికి రాదు.

మూల ఆహార పదార్థాల ఉత్పత్తిలో అభివృద్ధి పొందిన దేశాలే పైచేయిగా ఉండి పురుగు దేశాలు వ్యాపారంచేసే అనేక పరుకుల విషయంలో ఉత్పత్తి పెరుకదేయుంది అని ఈ నివేదికలో తెలియజేశారు.

జీతం హెచ్చించాలని వ్యవసాయశాఖ మేస్త్రీ, ఫీల్డుమెన్ డిమాండ్

మార్కెట్టు, జూన్ 8

పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ శాఖ ఫీల్డుమెన్, మేస్త్రీలు మొన్న సమావేశమై జీతములు పీల్డుమెన్‌కు, మెట్రిక్యులేట్సు వాన్ మెట్రిక్యులేట్సు జీతము లేకుండా పీల్డుమెన్‌కు రు 140-5, 200 ల చొప్పున, మేస్త్రీలకు రు 80-4-100-5-135 ల చొప్పున యివ్వవలసినదిగా కోరుచుకొనగు వ్యవసాయ శాఖ డైరెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించుటకు తీర్మానించారు.

ఘాటైన క్రిమిసంహారిణి

"పీరమిడ్" ఫినయిలు

వ్యాపారవివరాలకు, డిస్ట్రిబ్యూషన్‌కై బ్యూరో నేషనల్ ప్రోడక్ట్స్ సిండికేట్, మద్రాస్ - 21.

SWASTIK.

నిమిషానికి
యిరువైవేల
కంటే
యెక్కువ సార్లు!



ఆనగా ప్రతి నెల సుమారు కొంటె కోట్ల చార్‌మినార్ సిగరెట్లు అమ్మకమగుచున్నవి! అవును. విజంగా ఇండియాలో ప్రజాదరణ పొందిన సిగరెట్ చార్‌మినారే — ఎక్కువగా కూడా! ఎందుచేత? ఎందుకనగా, చార్‌మినార్ యొక్క అసమానమైన సువాసన, అద్వితీయమైన రుచితో యితర సిగరెట్టేదియు సాటిరాదు. వజీరు సుల్తాను టుబాకో కంపెనీవారు దానిని యేవిధముగా చేయుచున్నారో తెలుసా! నాణ్యమైన పొగాకుతో ప్రత్యేకమైన పద్ధతులతో, నిపుణులైనవారు ప్రావీణ్యతతో తయారు చేయుటవలననే! ఈ ఫేక్టరీ ఆగ్నేయాసియాలో చాలా పెద్దది. ప్రవీణులు చార్‌మినార్ కోసం ప్రత్యేకంగా పండించిన నాణ్యమైన పొగాకును యెంచుకొనెదరు. నేర్పరులైన పనివారు ఆకులను తీయుదురు. నాణ్యతలు లేదనేటంటే ప్రతి పెండెను పరిశీలించెదరు. త్రిపర్యాయమైనరించిన పొగాకును విషయులు మిశ్రమం చేయుదురు. తరువాత, ప్రత్యేకముగా చార్‌మినార్‌కు మాత్రమే నియమించబడిన అవసరపు విధానము జరిపించెదరు. ఆ ఆకు పిమ్మట, చేతితో తాకకుండా, నిమిషానికి యిరువైవేల సిగరెట్లు తయారుచేసే ఆటోమేటిక్ యంత్రాలలోనికి ఆ పొగాకుసంతా పంపెదరు.

చార్‌మినార్ - పండిన, పెరుగుచున్న తేయాకు - చారలతోనూ, ప్రత్యేకమైన సిగరెట్టు

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్,
భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు!

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ ర